# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 24, మార్చి 2024 | 16 పేజీలు


## గంజాయి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు




2లో...

10 కిలోల గంజాయి పట్టివేత
ఐదుగురు నిందుతుల అరెస్టు

జగిత్యాల ఎస్పీ
సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : గంజాయి సీలేరు ప్రాంతం నుండి జగిత్యాలకు తెచ్చి విక్రయాలు చేస్తున్న ఐదుగురు నిందుతులను అరెస్టు చేసినట్లు జగిత్యాల ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు.



### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 35

సహర్
ఉ॥ 05 : 02

# నామమాత్రంగా పారిశుద్ధ్య వారోత్సవాలు



- వారోత్సవాలు కాగితాలకే పరిమితం
- రోడ్లపైనే నిల్వ ఉన్న నీరు.. శుద్ధి చేయని మురుగు కాల్వలు
- ఈగలు, దోమలకు నిలయాలుగా కాల్వలు
- కనిపించని అభివృద్ధి పనులు
- పర్యవేక్షణ లోపంతో కింది స్థాయి అధికారుల ఇష్టారాజ్యం

2 లో..

కోనరావుపేట,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం కార్యాక్రమాల పై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో బాగంగా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు పక్కా ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి మాసంలో 7 నుంచి 15 వరకు పారిశుద్ధ్యం వారోత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గ్రామాల్లో వారం రోజుల పాటు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఏ కార్యక్రమం నిర్వహించాలో ఆదేశాల్లో పేర్కొంది. స్థానికంగా నెలకొన్న సమస్యలను గుర్తించి, ప్రజలు ఇబ్బంది పడే అంశాల పై వెంటనే చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

## సమగ్రంగా పంట నష్టం వివరాలు సేకరించండి



2 లో..

రైతులు ఇబ్బందులు పడకుండా చూడండి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

పారువెల్ల, ఖాసింపేటలో దెబ్బతిన్న పంటల పరిశీలన

కరీంనగర్, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటల వివరాలను రైతుల వారీగా సమగ్రంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జిల్లాలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు. శనివారం రోజున పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల గౌతమ్ మోడల్ పాఠశాల, శ్రీ చైతన్య పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖాధికారి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

## నేటి రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

- కొల్లామార్క్ అడవిలో జరిగింది బూటకపు ఎన్‌కౌంటర్
- మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద దళారి నిరంకుశ బూర్జ్వ బడా పెట్టుబడిదారులు, భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడుతూ ప్రజలపై ..

2వ పేజీలో...




## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా స్త్రీ సాధికారత కేంద్రం సమన్వయంతో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 ఎంటిపి యాక్ట్ గురించి రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టిబి సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## కొండగట్టు ఆంజన్న ఆలయ ఈవో సస్పెన్షన్

మల్యాల ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ ఈవో వెంకటేష్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

2లో...

## నామమాత్రంగా పారిశుద్ధ్య వారోత్సవాలు

మొదటి పేజి తురువాయి..

ఇందులో పంచాయతీ కార్యదర్శులు ప్రధాన పాత్ర పోషించాల్సి ఉండగా, స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, యువకులను భాగస్వామ్యంతో కార్యక్రమంలో పాల్గొనే చర్యలు చేపట్టాలి. కానీ అలాంటి ఏమి చేయకుండా వారం రోజుల పాటు గ్రామాల్లో నామమాత్రంగా కార్యక్రమాలను నిర్వహించి, చేతులు దులుపుకున్నారు. గ్రామాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాలను మండలాధికారులు, ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాల్సి ఉండగా,ఒక్కరూ కూడా అటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. దీంతో కార్యక్రమం నిర్వహణ కార్యదర్శులు ఇష్టా రాజ్యంగా చేపట్టారు. దానికి ఉదహారణగా మూడు రోజుల క్రితం కోనరావుపేటలో కురిసిన వానలకే రోడ్లన్నీ బురదమయం కావడం, రోడ్ల పై వర్షను నీరు నిల్వడం, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టకపోవడం, మురుగు కాల్వలను శుద్ధి చేయకపోవడంతో ఈగలు, దోమలకు నిలయంగా మారాయి. అంతేకాకుండా రోడ్ల పై మురుగు నీరు నెలల తరబడి నిల్వ ఉండడంతో నాచు తయారైందంటే, అధికారుల పారిశుద్ధ్యం పై ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థమవుతోంది.మండల కేంద్రానికి నిత్యం అన్ని శాఖల అధికారులతో పాటు ఉన్నతాధికారులు వచ్చే గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిన పట్టించుకునే వారే కరువయ్యారంటే, మిగితా గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా, అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం పరిస్థితి ఇలా నెలకొంది. పారిశుద్ధ్యం వారోత్సవాల్లో మొదటి రోజు గ్రామాల్లో పనుల గుర్తింపుతో పాటు రోడ్లు ఊడ్చుట కార్యక్రమం చేట్టాల్సి ఉంటుంది. రెండో రోజు మురుగు కాల్వల నుంచి మట్టి తొలగింపుతో పాటు రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రం చేపట్టాలి. వ్యక్తి గత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించే పక్రియ చేపట్టాలి. మూడో రోజు గ్రామాల్లో డ్రై డే కార్యక్రమంలో నిర్వహించాలి. సెప్టిక్ ట్యాంక్‌లు ఉన్న వారికి ఇంకుడు గుంతను నిర్మించే పక్రయ చేపట్టాలి. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండేలా చర్యలు తీసుకోవాలి. నాల్గొ రోజు శిథిలాలను గుర్తించి, చెత్త కుప్పలను తొలగించాలి. రోడ్ల పై గుంతలను పూడ్చడంతో పాటు నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో మట్టి పోయించాలి. ఐదో రోజు ప్రభుత్వ సంస్థలు, కమ్యూనిటీ



ప్రదేశాలను శుభ్రం చేయుట, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు,మినీ వాటర్ ట్యాంక్‌లను బ్లీచింగ్‌తో శుభ్రం చేయించాలి. ప్రజలు,ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా సంఘాల సభ్యులతో గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమాలను చేపట్టాలి. ఆరో రోజు నీరు నిలిచే ప్రదేశాల్లో అయిల్ బాల్స్ వేయుట,పనికి రాని బోరు బావులు, బావులను పూడ్చివేయాలి. ఏడోరోజు డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టాలి. యాంటీ లార్వా స్ప్రే చేయుట, రాత్రి వేళలో ఫాగింగ్ చేయాలి. చివరి రోజు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగహన కొరకు ప్రత్యేక గ్రామ సభ నిర్వహించాలి.పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయతీ అరవణిలో సన్మాన కార్యక్రమం చేపట్టాలి. కానీ వీటిలో ఏమి సక్రమంగా చేయకుండా నామమాత్రంగా చేశారు. కేవలం పారిశుద్ధ్యం కార్యక్రమాలు నిర్వహించకుండా, కాగితాలకే పరిమితం చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.దానికి నిదర్శనమే మూడు రోజుల క్రితం కురిసిన వానలకు పూర్తిగా లోపించింది. దీంతో వాతవరణంలో మార్పులతో పాటు రోడ్లన్నీ బురదమై, మురుగు కాల్వలు శుద్ధి చేయకపోవడంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు.జలుబు,జ్వరాల బారిన పడుతున్నారు. వారోత్సవాల్లో ఒక్క కార్యక్రమం కూడా సక్రమంగా చేయకపోవడం, ఫాగింగ్ మిషన్‌లు అన్ని గ్రామాల్లో లేకపోవడంతో కొన్ని గ్రామాల్లో వాటి వినియోగం చేశారు. అంతేకాకుండా వారోత్సవాల సందర్భంగా కాకుండా వారం రోజుల ఒక్కసారి గ్రామాల్లో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పారిశద్ధ్యం, ప్రజారోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, గ్రామాల్లో పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సమగ్రంగా పంట నష్టం వివరాలు సేకరించండి

మొదటి పేజీ తురువాయి..

శనివారం గన్నేరువరం మండలం పారువెల్ల, ఖాసింపేట గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పొద్దుతిరుగుడు, మొక్కజొన్న పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న పొద్దు తిరుగుడు గింజలు, మొక్క కంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బాధిత రైతులు యాళ్ళ చంద్రశేఖర్ రెడ్డి, గుజ్జ హరీష్‌తో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పంట నష్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేశారు.. పెట్టుబడికి ఎంత ఖర్చు చేశారు.. ఎంత పంట నష్టం జరిగింది.. పెట్టుబడి ఎంత వచ్చేది.. అన్ని వివరాలను కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, వేరుశనగ, ఆయిల్ ఫామ్ పంటలతోపాటు కూరగాయలను పండిస్తున్నామని రైతులు వివరించారు. ఒకే రకమైన పంట కాకుండా వివిధ రకాల పంటలను పండిస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దెబ్బతిన్న పంటల వివరాలను రైతు వారీగా త్వరగా సేకరించి నివేదిక అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఏ ఒక్క రైతు తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. దిగుబడి వచ్చే సమయంలో వర్షం కురియడం వల్ల పంటలు దెబ్బ తినడంతో నష్టం జరిగిందని చెప్పారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారీగా తిరిగి పంట నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు.

**కనుక మొక్కల పెంపకం చేపట్టండి...** రాబోయే వర్షాకాలంలో కానుగ మొక్కల పెంపకంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఖాసింపేటలో మొక్కజొన్న పంటను పరిశీలించిన అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. గ్రామాల్లో రహదారుల వెంట కానుగ చెట్లను పెంచాలని, తద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. రహదారుల వెంట చాలా చక్కగా కానుక చెట్లు పెరిగాయని కలెక్టర్ చెప్పారు. మొక్కల సంరక్షణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో శంకర్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఎంపీఓ పివి నరసింహారెడ్డి, ఏఈఓ అనూష, మోహన్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

మొదటి పేజి తురువాయి..

ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, జిల్లా స్త్రీ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సిహెచ్.స్వప్న, డిపిహెచ్ఎన్ఓ డోరకమ్మ, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు, టిబి జిల్లా నోడల్ పర్సనల్ ప్రతాప రెడ్డి, సిహెచ్ఓ ఎ.మధుసూదన్, హెచ్ఇ డిపిపిఎం ప్రభాకర్, డిపిఓ రాజేందర్ తదితరులున్నారు.

## కొండగట్టు ఆంజన్న ఆలయ ఈవో సస్పెన్షన్

మొదటి పేజి తురువాయి..

కొండగట్టులో గత కొన్నాళ్లుగా వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆలయానికి చెందిన సొమ్మును అవకతవకలకు పాల్పడడంపై ఓ ఉద్యోగిని సస్పెండ్ చేయడమే కాకుండా అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం నేపథ్యంలో ఆ తదుపరి జరిగిన విచారణ అనంతరం ఆలయ ఈవో వెంకటేష్ నిర్లక్ష్యంపై దేవదాయ శాఖ సీరియస్‌గా భావించి ఈవోను సస్పెండ్ చేసినట్టు తెలిసింది. ఆలయంలో జరిగిన పలు అవకతవకలు పై దేవాదాయ శాఖ డిప్యూటి కమిషనర్ విచారణ జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

## గంజాయి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు

మొదటి పేజి తురువాయి..

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ పర్యవేక్షణలో,రూరల్ సిఐ ఆరిఫ్ అలీఖాన్,రాయికల్ ఎస్సై అజయ్,వారి సిబ్బంది రాయికల్ శివారులో శనివారం వాహనాలు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు ఎ1,ఎ2లు బైక్‌పైన ఇటిక్యాల వైపు వెళ్తుండగా ప్రభుత్వ కళాశాల వద్ద వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద గల కాలేజి బ్యాగులో 6 కిలోల ఎండు గంజాయి ఉన్నది.నిందితుల వద్ద నుండి గంజాయి,సెల్‌ఫోన్‌లు,బైక్ స్వాధీన పరచుకొని విచారించగా వారు చేసిన నేరం ఒప్పుకున్నారు.అలాగే మెట్‌పల్లి డిఎస్పీ ఉమా మహేశ్వర్‌రావు,పర్యవేక్షణలో,మెట్‌పల్లి సిఐ నవీన్,మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్,వారి సిబ్బంది రేగుంట-గొర్రెపల్లి మద్య గల అటవీ దారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి ఎ1 నితిన్ బైక్‌పైన రేగుంట నుండి మల్లాపూర్ వైపు వెళ్తుండగా,అటవి దారిలో అతనిని పట్టుకొని విచారించగా అతని వద్ద గల 4 కిలోల ఎండు గంజాయి ఉన్నది.నిందితుని వద్ద నుండి గంజాయి,సెల్‌ఫోన్,బైక్ స్వాధీన పరుచుకొని విచారించగా అతడు చేసిన నేరం ఒప్పుకున్నాడు.ఇట్టి రెండు కేసులలో 10 కిలలో గంజాయిని,రెండు బైక్‌లను, 6 సెల్‌ఫోన్‌లను జప్తు చేయడమైనది.ఈ రెండు కేసులలో నిందుతుల దగ్గరి నుండి గంజాయి కొన్నవ్యక్తుల గురించి,నిందుతలకు గంజాయి అమ్మిన వ్యక్తుల గురించి దర్యాప్తు జరుగుతుంది.నేరం చేసిన విధానం :- నిందితుడు పెనుగొండ గణేష్ ఒడ్డెర,రాయికల్ వాస్తవ్యడను.అతడు 2015 సంవత్సరంలో హైదరాబాద్‌లోని ఒక ఇంజనీరింగ్ కాలేజిలో బిటెక్ చదివేటప్పుడు అక్కడ తన స్నేహితుల ద్వారా గంజాయి సేవించడం అలవాటు అయింది.హైదరాబాద్‌లోని అతని స్నేహితులు సీలేరు వెళ్లి గంజాయి కొనుక్కొని వచ్చేవారు.అలా వారి దగ్గర సీలేరు,విశాఖపట్నం జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఫోన్ నెంబర్ తీసుకోని ఎప్పుడైనా గంజాయి కావాలనుకుంటే పనికొస్తుందని అతని ఫోన్‌లో సేవ్ చేసుకొని పెట్టుకున్నాడు.గంజాయికి బానిస అవ్వడం వలన హైదరాబాద్‌లో సరిగా చదువక బిటెక్‌ను మద్యలో ఆపివేసి ఇంటికి వెళ్లినాడు.2018 సంవత్సరంలో రాయికల్‌లో అతని మామ పొలంలో డైరీ ఫారం పెట్టినాడు.రెండు సంవత్సరాలు నడిచిన తర్వాత నష్టం రావడంతో డైరీ ఫాం మూసివేసినాడు.రాయికల్‌లో ఉంటుండగా రాయికల్ పరిసరగ్రామాలకు చెందిన వ్యక్తులు 01.మాలవత్ సతీష్‌కుమార్,రావులకారి నితిన్,తోట అజయ్,ఆవుల సాగర్,మరికొంత మంది కలిసి బర్త్‌డే పార్టీల్లో,దావత్‌లు చేసుకున్నప్పుడు గంజాయి తాగేవాళ్లు.అలా అందరూ గంజాయి అలవాటు ఉండటం వళ్ల క్లోస్ ఫ్రెండ్స్ అయినారు.మలావత్ సతీష్‌కుమార్ అలియానాయక్ తండా కరీంనగర్ నందు డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు.అతనికి ఒక సంవత్సరం కింద ఇంటర్ సెకెండ్ ఇయర్ చదువుతుండగా గంజాయి తాగడం అలవాటయింది.మాలవత్ సతీష్‌కుమార్ కూడా కరీంనగర్ లోనే డిగ్రీ చేస్తున్నాడు.ఇద్దరికీ జల్సాలు చేయుటకు డబ్బులు లేకపోవడంతో సీలేరుకు పోయి గంజాయిని తెచ్చి అమ్మితే ఎక్కువ డబుబ్బులు సంపాదించవచ్చని అనుకున్నారు.వారు ఇద్దరు సీలేరు వెళ్లి గంజోయి తెచ్చుటకు నిర్ణయించుకున్నారు .గణేష్,సతీష్‌లు సీలేరు వెళ్లి గంజాయి తీసుకువస్తామని చెప్పగా,నితిన్,అజయ్, సాగర్,మరికొంత మంది వ్యక్తులు గణేష్ ఫోన్‌పే అకౌంట్‌కు డబ్బులని ట్రాన్స్‌ఫర్ చేసినారు.ఈ నెల ఒకటో తారీఖు నాడు గణేష్,సతీష్‌లు రేగుంటకి చెందిన నితిన్ యొక్క డ్యూక్ కెటియం-200 బైక్ తీసుకొని,సీలేరుకు వెళ్లి అక్కడ రాజు వద్ద సుమారు 10 కిలోల గంజాయిని కొని,రాయికల్‌కి తీసుకొని వచ్చారు.ఆ 10 కిలోల గంజాయిని గణేష్,సతీష్‌లు కొంత తాగి మిగితా గంజాయిని నితిన్, అజయ్, సాగర్ మరికొంత మంది వ్యక్తులకు అమ్మినారు.నితిన్,అజయ్, సాగర్‌లు కొన్న గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి రాయికల్ పరిసర గ్రామాల అమాయక యువకులకు అమ్మినారు.వారు తీసుకువచ్చిన గంజాయి అయిపోవడంతో మళ్లీ సీలేరు వెళ్లి గంజాయిని కొనుక్కోద్దామని అనుకున్నారు.నితిన్,అజయ్,సాగర్ ,మరికొంత మంది వ్యక్తులు గణేష్‌కి డబ్బులు పంపినారు.మరలా గణేష్,సతీష్‌లు నితిన్ యొక్క అదే బైక్‌ను తీసుకొని ఈనెల 19న సీలేరు వెళ్లి అదే వ్యక్తి దగ్గర గంజాయిని కొన్నారు.3 ప్యాకెట్లు గల సుమారు 10 కిలోల గంజాయిని గణేష్,సతీష్ కాలేజి బాగ్‌లో రాయికల్‌కు ఈనెల 21న అర్ధరాత్రి తీసుకొని వచ్చి,గణేష్ యొక్క ఇంటిలో దాచినాడు.అందులో నుండి సుమారు 4 కిలోల గల ఒక ప్యాకెట్‌ను నితిన్ రాయికల్ వచ్చి 22 నాడు ఉదయం తీసుకొని రేగుంటకు వెళ్లినాడు.అయితే ఈనెల 23న ఉదయం గణేష్,సతీష్‌లు వారి వద్ద ఉన్న రెండు ప్యాకెట్లు గంజాయిను రాయికల్ నుండి ఇటిక్యాల శివారులో గల ఒక మామిడి తోటలో చిన్నచిన్న ప్యాకెట్లుగా చేయడానికి తీసుకువెళ్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు రాయికల్ శివారులో గల ప్రభుత్వ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న రాయికల్ ఎస్సై అజయ్ తన సిబ్బందితో కలిసి నిందితులు గణేష్,సతీష్‌లను పట్టుకున్నారు.వారి వద్ద నుండి 6 కిలోల గంజాయి,3 సెల్‌ఫోన్లు,డ్యూక్ కెటియం బైక్‌ను జప్తు చేసినారు.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న గణేష్ సతీష్‌లపై అమాయక యువకులకు అమ్ముతున్న అజయ్,సాగర్,మరికొంత మందివ్యక్తులపై రాయికల్ పోలీస్‌స్టేషన్ నందు కేసు నమోదు చేయనైనది.నితిన్ తన ఇంటి వద్ద ఉన్న 4 కిలోల గంజాయని తీసుకొని ఏదైనా అడవిలో చిన్న చిన్న ప్యాకెట్లు చేయడానికి రేగుంట నుండి మల్లాపూర్ వైపు వెళ్తుండగా మల్లాపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి రేగుంట గొర్రెపల్లి మధ్య గల అడవి దారిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నితిన్‌ని పట్టుకొని అతని వద్ద నుండి 4 కిలోల గంజాయిని ,ఒక సెల్‌ఫోన్,ఒక బైక్‌ను జప్తు చేసినారు.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నితిన్‌పై మల్లాపూర్ పోలీస్‌స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.ఈ గంజాయి అక్రమ రవాణా చేస్తూ,అమ్ముతున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్న రూరల్,మెట్‌పల్లి సిఐలను,రాయికల్,మల్లాపూర్ ఎస్సైలను,కానిస్టేబుల్స్ సంతోష్,ప్రశాంత్,సుమన్,కిరణ్,పి.సంతోష్,సురేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నేటి రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

మొదటి పేజీ తురువాయి..

విచ్చలవిడి దోపిడిని కొనసాగిస్తున్నాయని, ఎదురించిన మావోయిస్టు పార్టీని నిర్మూలించడానికి మార్చి 19, 2024న కొల్లామార్కా అడవిలో నలుగురు మావోయిస్టు నేతలను పోలీసులు ఎన్‌కౌంటర్‌ల పేరున హత్యలు చేసారని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండించారు. శనివారం విలేకరులకు పంపిన సుదీర్ఘ లేఖలో తీవ్రంగా దుయ్యబట్టారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో దోపిడి, దొంగలకు అడ్డుగా, ప్రజలకు అండగా ఉన్న మావోయిస్టులను హిందూత్వ పాసిస్టు పాలన కొనసాగిస్తున్న వ్యూహాత్మకంగా సూరజ్‌కుండ్ పథకాన్ని రచించారని, ఇందులో భాగంగానే కగార్-సూర్యశక్తి పేర్లతో నూతన బహుముఖ దాడులను పాలక ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ తన లేఖలో ఆరోపించారు. మార్చి 19 గడ్చిరోలి జిల్లా ఐరి తాలూక కొల్లామార్కా అడవిలో కామ్రేడ్ మంగు, (డివిసిఎం) కామ్రేడ్ రాజు, (పిఎం) బుద్రామ్ (పిఎం)లను అన్నంలో విషం పెట్టి ప్రాణాలతో పట్టుకుని క్రూరంగా హింసించి, ఉదయం 6గంటల ప్రాంతంలో కాల్చి చంపి ఎప్పటిలాగే ఎదురుకాల్పుల కట్టుకథను పోలీసులు అల్లారని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో తీవ్రంగా ఆరోపించారు. సభ్య సమాజానికి నిజాలను తెలియకూడదని నేపంతో వారి శవాలను కూడా చూపించకుండా అమరులైన కామ్రేడ్స్ మంగు, వర్గేష్, రాజు, బుద్రామ్‌ల శవాలను రిపోస్టు మార్టం చేయాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. కొల్లామార్కా ఎన్‌కౌంటర్‌పై రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని జగన్ తన లేఖలో డిమాండ్ చేసారు. ఈ ఎన్‌కౌంటర్ కారకులైన వారిని వెంటనే శిక్షించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ రాష్ట్రంలో మార్చి 24 ఆదివారం బంద్ పాటించాలని పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్లను ఖండించాలని జగన్ తన లేఖలో ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంగి-ఇంద్రవెల్లి కార్యదర్శి కొమురభీం-మంచిర్యాల్ డివిజన్ కమిటీ మెంబర్ కామ్రేడ్ వర్గేష్, (డివిసిఎం) అలియాస్ ఊజి మొద్ది వర్గేష్ కోత్రం గ్రామస్తుడని బైరాన్‌ఘడ్ బ్లాక్, బీజాపూర్ జిల్లా సిర్పూర్-చెన్నూర్ ఏరియా కమిటీ కార్యదర్శి కొమురభీం-మంచిర్యాల డివిజన్ కమిటీ మెంబర్, మిలిటరీ కమాండర్, ఉమ్మడి జిల్లా కమిటీ మెంబర్ కామ్రేడ్ మంగు, (డివిసిఎం) అలియాస్ పొడియం పాండు కొత్రం గ్రామం, బైరాన్‌ఘడ్ బ్లాక్, బీజాపూర్ జిల్లా, కామ్రేడ్ రాజు (పిఎం) ఈస్నూర్ గ్రామం, బీజాపూర్ బ్లాక్, బిజాపూర్ జిల్లా కామ్రేడ్ కూహుండం బుద్రమ్ (పిఎం) పొనాడ్ గ్రామం, బైరాన్‌ఘడ్ బ్లాక్, బీజాపూర్ జిల్లా అని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో మృతి చెందిన నక్సలైట్ల వివరాలను పేర్కొన్నారు. పాలక ప్రభుత్వాల సామ్రాజ్యవాద దళారి, నిరంకుశ, పెట్టుబడిదారి, భూస్వామ్య వర్గాలను దోపిడి రాజ్యాని న్ని, కూల్చియ దీర్ఘకాలిక సాయుధ యుద్ధ మార్గంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో కామ్రేడ్స్ ప్రజల కోసం పోరాడుతూ అంతిమంగా ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛ సమానత్వం సాధించగల్గుతామన్న విశ్వాసంతో తుది శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తామని మావోయిస్టు నేత జగన్ తన లేఖలో ప్రజలకు అభయం ఇచ్చారు. బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులైన కామ్రేడ్ మంగు, కామ్రేడ్ వర్గేష్, కా మ్రేడ్ బుద్రుమ్, కామ్రేడ్ రాజు అమరుల ఆశయాలను కడదాక కొనసాగిస్తూ వారి లక్ష్యసాధనకై పోరాడుతామని నివాళులు అర్పిస్తున్నట్లు జగన్ తన లేఖలో పేర్కొన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 24వ తేది నేటి బంద్‌ను విజయవంతం చేయాలని ఫాసిస్టు వ్యూహాత్మక బహుముఖ దాడులను కగార్-సూర్యశక్తి పథకాలను ఓడిద్దామంటూ మావోయిస్టు రాష్ట్ర నేత జగన్ తన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు.

# మైనర్ బాలికలపై అత్యాచారం

**కేసులలో (మూడు) నిందితునికి ప్రతి కేసులో 20 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్ష**

**ప్రతి కేసులో రూ.5 వేల జరిమాన**

**ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి రూ.3 లక్షల పరిహారం**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామానికి చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తుంటాడు. నిత్యవసర సరుకులు కొరకు దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్‌గా చేస్తాడు.బాలికలకు తన సెల్‌ఫోన్ ఇచ్చి గేమ్స్ ఆడుకోమని చెప్పి మెల్లగా దగ్గరికి వచ్చి సెల్‌ఫోన్‌లో బూత్ వీడియోలు బొమ్మలను బాలికలకు చూపెడుతూ వారిపై లైంగిక దాడి చేసేవాడు.బాలికలను బెదిరించి బైక్‌పై ఎక్కించుకొని బహిరంగ ప్రదేశాలకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడేవాడు.దీని గురించి ఇంట్లో చెబితే పోలీసులు వస్తారు.మీ పరువు పోతుందని బాలికలను భయభ్రాంతులకు గురిచేసి ఎవరికి చెప్పకుండా చేసేవాడు.ఈ విధంగా గ్రామంలోని ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడ్డారని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హరికృష్ణ చేస్తున్న వికృతి చేష్టలను గమనించి బాలికల తల్లిదండ్రులను సమాచారం అందించడం జరిగింది.ముగ్గురు బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 75/2022,76/2022,77/2022,సెక్షన్స్ 376(ఎబి),506 ఐపిసి సెక్షన్ 5 అండ్ 6 ఆఫ్ పోక్సో చట్టం కింద గొల్లపల్లి పోలీస్ అప్పటి ఎస్సై శ్రీధర్‌రెడ్డి కేసు నమోదు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ కేసును విచారించడం జరిగింది.పిపి కోర్టు డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితునిపై నేరు రుజువుకాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున కారాగార శిక్ష రూ.5 వేలు జరిమానా,బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు.ఈ కేసులో పిపిసి బాల త్రిపుర సుందరి,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్‌గా డిఎస్పీ ప్రకాష్,ఇన్స్పెక్టర్ కోటేశ్వర్,ధర్మపురి సిఐ రామ్‌నరసింహారెడ్డి,గొల్లపల్లి ఎస్సై సతీష్, సిఎమ్ఎస్ ఎస్సై రాజునాయక్,కోర్టు కానిస్టేబుల్స్ డి.ఎల్లయ్య,శ్రీధర్,సిఎమ్ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్,రాజులు నిందితులకి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాదారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగిది.కేసులో నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**- మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి**

**- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్ళపల్లి సురేందర్**




ఓదెల, ప్రభాత వార్త:

మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్ళపల్లి సురేందర్, తాళ్ళపల్లి రమేష్ అన్నారు. షాహిద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో కొవ్వొత్తులతో వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆనాటి ముగ్గురు అమరులు చేసిన త్యాగం ఈ దేశ ప్రజలు మరువలేనిదని, అలాంటి పోరాటమే ఈరోజు దేశంలో ఉన్న పాలక మతోన్మాద బిజెపి ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి భగత్‌సింగ్ కి వెంటనే భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తాళ్ళపల్లి ఓదెలు, ఎర్ర పోచయ్య, కొమురయ్య, అభి, తాళ్ళపల్లి మహేష్, ఏఐవైఎఫ్ కనగర్తి శాఖ నాయకులు కొలిపాక శ్రీనివాస్, సారయ్య, తాళ్ళపల్లి శ్రీనివాస్, లెనిన్, భరత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ మల్లేశం యాదవ్



ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు బత్తుల రమేష్, పెద్దపల్లి పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నిక పెద్దపల్లి పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు జరిగాయి. పెద్దపల్లి పట్టణ అధ్యక్షులుగా బత్తుల రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ కమిటి చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ధర్మకర్తల బత్తుల రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## నేత్రదానం చేసిన మృతురాలు లక్ష్మి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన ముంజాల లక్ష్మి శనివారం మృతి చెందారు. ఆమె నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధలకు చూపును ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్‌విపి గోదావరిఖని ఐ బ్యాంక్ టెక్నిషియన్ ఉపేందర్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపారు. కుటుంబం దుఃఖంలో ఉండి కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుటకు ముందుకు కుమారులు మహేందర్, భార్య స్రవంతి, రాజు, భార్య సోనీ, కుతురు కోమల, శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, రమేష్, రాజమౌళి, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, క్యాతం మల్లేశం, వెంకటేశ్వర్లు, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్, త్రివేది అభినందనలు తెలిపారు.

## పిల్లల సందడి పేరుతో సమ్మర్ క్యాంపులు

పాలకుర్తి, ప్రభాత వార్త:

పిల్లల సందడి పేరుతో గ్రామాల్లో త్వరలో సమ్మర్‌క్యాంపులు ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఇళ్లల్లో ఉంటూ తమ కరికులం ఆక్టివిటీల్లో వెనుకంజ పడుతున్నారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత విద్యార్థులు పాఠశాలకు వచ్చే సమయానికి తమ జ్ఞాపకశక్తిని ఇతర నైపుణ్యాలన్నీ మర్చిపోయి మళ్ళీ మొదటికి వస్తున్నారు. దీంతో విద్యార్థులను యాక్టివ్ గా ఉంచేందుకు పిల్లల సందడి పేరుతో అన్ని గ్రామాలలో సమ్మర్ క్యాంపులు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో డిగ్రీ ఉత్తీర్ణత అయిన యువతి, యువకులకు వాలంటీర్లగా పెట్టి సమ్మర్ క్యాంపులు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆసక్తి గల యువతీ, యువకులను సమ్మర్ క్యాంపులు నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్ లో పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైనా వాలంటీర్లకు రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాల్లో పిల్లల సందడి సమ్మర్ క్యాంపులు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తమ ప్రయత్నాల్లో ఉంది. సమ్మర్ క్యాంపులో కల్చరల్ ఆక్టివిటీస్, గేమ్స్, మోటివేషన్ తరగతులను నిర్వహించనున్నారు.







## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



తంగళ్ళపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:-

తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ళ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కేకే మహిందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె.టోనీ, సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్, పుర్మాని లింగారెడ్డి, గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, శోభ, సంగీత, కొత్త రవి, పొన్నాల లక్ష్మణ్ గౌడ్, భూపతి రెడ్డి, బాపురెడ్డి, సలీం, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు వాల్‌పోస్టర్లు తొలగింపు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు కావడంతో గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ రాజకీయ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లను తొలగిస్తున్నారు. పంచాయతీ సిబ్బంది అదే పనిలో నిమగ్నమయి గోడలమీద అతికించిన వివిధ రాజకీయ పార్టీల వాల్‌పోస్టర్లను, ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగిస్తున్నారు. గోడలపై రాసిన వాల్‌పెయింటింగ్‌ను చెరిపివేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల కోడ్‌లో భాగంగా పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలను ఆయా పంచాయతీల సిబ్బంది తొలగిస్తున్నారు.

## ఘనంగా భగత్ సింగ్ సుఖ్‌దేవ్ రాజ్‌గురు వర్ధంతి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

స్వాతంత్ర సమరయోధులు, విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్‌గురు సుఖ్‌దేవ్ వర్ధంతి వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో రగిలిన నిప్పు కణిక భగత్‌సింగ్ అని కొనియాడారు, నేటి యువత భగత్‌సింగ్‌ను స్పూర్తిదాయకంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టాస్క్ కో-ఆర్డీనేటర్ శ్రావణ్‌కుమార్, అధ్యాపక బృందం విజయ్, అంజనేయులు, వాణి, ఆదివిష్ణు,భిక్షమయ్య, మనోహర్, కృష్ణప్రసాద్, శైలజ, ఉమారాణి, శ్రావణి, శిరీషలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శుభోదయ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు

**తంగళ్ళపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:-**

సిరిసిల్ల పట్టణంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ పండుగను పాల్గొని శుక్లపక్ష పౌర్ణమి రోజున జరుపుకుంటారని కరస్పెండ్ శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. ఈ పండుగను చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ప్రేమాభిమానాలతో పండుగను వైభవంగా జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, పాఠశాల ఇన్చార్జి లావణ్య, స్వర్ణలత, విజయ, సాయి, ప్రియ, కల్పన, లత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణవేణి స్కూల్లో ముందస్తు హోలీ వేడుకలు



**రుద్రంగి, మార్చి 23, ప్రభాతవార్త:-**

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు హోళి సంబరాలను శనివారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునిలు, విద్యార్థులు ఒకరికి ఒకరు వివిద రంగుల చల్లుకొని విద్యార్థులకు హోళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ దేశ మతా సమైక్యంగా నిర్వహించుకునే పండగ హోళి అన్నారు. హోళి వేడుకల్లో విద్యార్థులు ఎటువంటి హానికరమైన రంగులు వాడకుండా పండుగ జరుపుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సురభి నవీన్ జన్మదిన సందర్భంగా పూజలు



**కోరుట్ల, ప్రభాతవార్త**

నిరంతరం ప్రజల కొరకు పరితపిస్తూ ఉప్పొంగే యువ కెరటం సురభి నవీన్ జన్మదిన సందర్భంగా స్థానిక హన్మాన్ మందరింలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కలాల సాయిచంద్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, ప్రభుత్వ ఆస్ప త్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం కార్యదర్శులు మరిపెల్లి నవీన్, గుండేటి సాయి, ఓబీసీ టౌన్ అధ్యక్షుడు గంద్ర వెంకటేష్, మైనార్టీ టౌన్ అధ్యక్షుడు ఎండి.అమ్ము, ప్రతి వినోద్, ఎడుమలపెల్లి సాయి, కమటం రమణ, గోడికె సాయి, పాతర్లమని మహేష్, పాతర్ల కృష్ణ, అల్వాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వివేకవర్ధిని విద్యార్థుల మాక్ పోలింగ్



**రాయికల్, ప్రభాతవార్త**

పట్టణంలోని వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులకు ఎన్నికల పనితీరు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుంటే మంచి నాయకులను ఎన్నుకునే అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**రాయికల్, ప్రభాతవార్త**

మండలంలోని అల్లీపూర్ గ్రామంలోని సుమారు 320పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశువైద్య అధికారి డాక్టర్ నరేష్ తెలిపారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు 3నెలలు వయసు దాటిన ప్రతి పశువుకు వేయించుకోవాలని డాక్టర్ నరేష్ సూచించారు. వేసవి కాలంలో పశువులలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని స ఊచించారు. ప్రధానంగా గాలికుంటు వ్యాధి, దూడలలో పారుడు రోగం, గొర్రెలు, మేకలలతో షీప్‌ఫాక్స్, ఇతర సంబంధ వ్యాధులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజేష్, కొప్పుల గంగారాం, ఎంబేరి సాయిరెడ్డి, అంజయ్య, సహదేవ్, హరీష్, పశువైద్య సిబ్బంది పోచయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**-ఎసీడీపీఓ సుచరిత**

**రుద్రంగి, మార్చి 23, ప్రభాతవార్త:-**

రుద్రంగి మండలం మానాలలో గర్భవతులకు శ్రీమంతం చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు ఈ రోజు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మానాల ఫస్ట్ అంగన్వాడి కేంద్రంలోపోషణ మేల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎసిడిపిఓ సుచరిత మేడం గారు మట్లాడుతూ గర్భవతిలో బాలింతల్లో రక్తహీనత తగ్గించేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలోనికి సరఫరా అవుతున్న సరుకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గర్భవతులకు రక్తహీనత తగ్గించేందుకు గిరిజన ప్రాంతాల్లో చిరుధాన్యాలపై, సాంప్రదాయ వంటలపై పాలిచ్చే తల్లులకు ఆహారంలో వైవిద్యత అంశంపై అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో గర్భవతికి శ్రీమంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మమత, డి.హబ్ సిబ్బంది దేవిక, సఖి సెంటర్ సిబ్బంది విజయ మండలంలోని అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం మరియు హెల్త్ సిబ్బంది మరియు తల్లులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు ప్రభుత్వం ఆదుకుంటుంది

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి**



**తంగళ్ళపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:-**

రైతులు అధైర్యపడవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామల్లో వడగళ్ళ వానతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని అన్నారు. కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే చేసి చూపెడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని చెప్పి మోసం చేసిందని మండిపడ్డారు. ప్రతి ఒక్క రైతును ఆదుకొని అండగా ఉంటామని తెలిపారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాన 10వేల రూపాయలను ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అద్యక్షడు ప్రవీణ్ జే టోనీ, మండల కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ శ్రీకాంత్, కటకం రాజశేఖర్, కొత్త రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

**రాయకల్, మేడిపల్లి, కథలాపూర్**

## బార్ అసోసియేషన్ కార్యదర్శిగా శ్రీనివాస్

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులోని న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఎన్నికలకు గానూ ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తోట ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా మద్దుల రోజ, కోశాధికారిగా చిలువేరి రాజేశ్వర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి గానూ తన్నీరు శ్రీనివాస్‌రావు, బైరి విజయ్‌కుమార్, న్యాయవాదులు, జూనియర్ ఎక్జిక్యూటివ్ పదవికి గానూ సయ్యద్ అనసుద్దీన్, ఎండి.ఫసియొద్దీన్, మరిపెల్లి గంగాధర్, సుతారి నవీన్, చింతకింది ప్రేమ్‌కుమార్, వురడి నరేందర్, న్యాయవాదులు పోటీల్లో నిలిచారు. ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించబడుతుందని బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులు మచ్చ వెంకటరమణమూర్తి, చెన్న విశ్వనాథం, వొటారికారి శ్రీనివాస్, సంగ విజయ్‌సాయి న్యాయవాదులు తెలిపారు.

## తెలంగాణ ఇనుము -ఉక్కు అతి ప్రాచీనమైనది

**-ప్రొఫెసర్ టిలో రహన్**

**మెటుపల్లి అర్భన్, మార్చి 23, ప్రభాతవార్త:-**



తెలంగాణ రాష్ట్రంలో గల ఇనుము-ఉక్కు అతి ప్రాచీనమైనదని సైప్రస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ టిలో రహ్రాన్ అన్నారు. జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల క్రితమే తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇనుము-ఉక్కు అతి ప్రాచీనమైనదని, ఆ ఇనుము ఉక్కును విదేశాల నుంచి పరిశోధకులు వచ్చి, ఈ ప్రాంతంలో పరిశోధనలు చేస్తున్నారని, అందువలన తెలంగాణ ఇనుము-ఉక్కునకు ప్రత్యేక ప్రాధ్యాన్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్‌తో పాటు కళాశాల బోధన మరియ ఉ బోధనేతర సిబ్బంది శాలువలతో ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా చరిత్రకారుడు డాక్లర్ జై కిషన్, మహారాష్టకు చెందిన డాక్టర్ మేఘన, డాక్లర్ రమేష్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడును

**మెటుపల్లి అర్భన్, మార్చి 23, ప్రభాతవార్త:-**



మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఆధ్వర్యంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లపై పానీపూరి సెంటర్‌లపై ఫలుదా సెంటర్‌లపై దాడులు నిర్వహించి ప్లాస్టిక్ స్వాదీనం చేసుకొని 4000 జరిమానా వేయబడినది. కమిషనర్ గారు మాట్లాడుతూ 120 మైక్రాన్ తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడినచో జరిమానా విధించబడునని తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో పరిశుభ్రంగా ఉంచాలని నిల్వ ఉన్న మాంసాన్ని వాడితే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు ప్లాస్టిక్ వాడినచో ఐదు వేల జరిమానా విధించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పున్నం నాయక్ నిజాం నరేష్ శేఖర్ పాల్వను మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం : ఐసిడిఎస్ సూపర్వైజర్



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : సరైన పోషకాహారం తీసుకోవడం వల్లే తల్లి,బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసిడిఎస్ జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవితా రాణి అన్నారు.పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని విజయపురి అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భవతులు,బాలింతలు పాటించవలసిన జాగ్రత్తలు,తీసుకోవాల్సి న పోషకాహారం,టీకాలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు.రక్తహీనత వల్ల గర్భిణీలు బాలింతలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు,రక్తహీనతను అధిగమించేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు గురించి సూపర్వైజర్ వివరించారు.గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసూతి అయ్యే వరకు గల 1000 రోజుల ప్రాముఖ్యతను వివరిస్తూ వారు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి తెలియజేశారు.వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు.అనంతరం తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, అరుణ, యతీశ్వరి, కళావతి, మాధవి,సీమ,లక్ష్మి,జయమాల,భాగ్యలక్ష్మి,తదితర ులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త
జగిత్యాల, సారంగపూర్, భీర్పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

# అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్గా చుక్క గంగారెడ్డి

నియామక పత్రం జారీచేసిన జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ



బుగ్గారం, ప్రభాతవార్త : ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకోవడం కోసం కృషి చేస్తున్న జాతీయ స్థాయి సంస్థ అయిన బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఎ) సంస్థను విస్తరింపజేసే దిశలో భాగంగా జగిత్యాల జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్గా చుక్క గంగారెడ్డిని నియమిస్తూ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ శనివారం ఉత్తర్వులు జారీచేశారు.చుక్క గంగారెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే తన పరిధిలోకి వచ్చే అన్ని కమిటీలను ఏర్పాటు చేసి జాతీయ కార్యాలయానికి పంపాలని ఆ ఉత్తర్వులో ఆదేశించారు. జ్యోతిరావుపూలే, కాన్షిరాం, అంబేద్కర్, బుద్ధ ఆశయాలకు అనుగుణంగా పనిచే యాలని,వారి యొక్క సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని అందులో సూచించారు.ఇప్పటికే ఉత్తమ జర్నలిస్టు అవార్డు గుర్తింపుతో పాటు సేవారత్న నేషనల్ అవార్డును కూడా చుక్క గంగారెడ్డి అందుకున్న సంగతి తెలిసిందే.చుక్క గంగారెడ్డికిఅందజేసిన నియామకపు పత్రం ప్రతిని జగిత్యాల జిల్లా కలెక్టర్కు,జిల్లా పోలీస్ అధికారులకు,సాంస్కృతిక శాఖ అధికారులకు అందజేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో నల్లా రాధాకృష్ణ సూచించారు.

# భగత్సింగ్ వర్ధంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా జరపాలి




జగిత్యాల టౌన్, ప్రభాతవార్త : జగిత్యాల పట్టణంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్సింగ్ 93వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు శివసాయిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాన్ని నవ్వుతూ వదిలేసిన భగత్సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికారికంగా నిర్వహించాలని భగత్సింగ్కు భారతరత్న ప్రకటించాలని,నిరుద్యోగ యువత కోసం భగత్సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని,భగత్సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని,దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి సరియైన గౌరవాన్ని దక్కించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.బాంబులు,పిస్టల్స్ విప్లవం చేయవు విప్లవం అనే కత్తి ఆలోచనల రాయిపై పదును పెడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ కార్యక్రమంలో రాహుల్,నాగరాజ్, అర్చన, కళ్యాణి, సుత్రకుని, స్రవంతి, కీర్తన,సంజయ్,వేణు,అక్షయ్కుమార్,మనోజ్,అబు,వరుణ్,సయితేజ,సులే మాన్,తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ప్రశాంతరావుపేటలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్



బుగ్గారం, ప్రభాతవార్త : నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో బుగ్గారం మండలంలోని ప్రశాంత రావుపేట గ్రామంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఛత్రపతి శివాజీ హిందూ యువసేన మండల అధ్యక్షులు మారం గణేష్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పెద్దయ్య,ఉపాధ్యాయులు పాల్గొని క్రీడ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.కబడ్డీ మొదటి బహుమతి గొల్లపల్లి,రెండవ బహుమతి శివాజీ యూత్ బుగ్గారం,వాలీబాల్ మొదటి బహుమతి యశ్వంత్రావుపేట,రెండవ బహుమతి ఫ్రెండ్స్ యూత్,జట్లకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్,అజయ్,మహేష్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# నృసింహాలయంలో ప్రత్యేక పూజలు



ధర్మపురి, ప్రభాతవార్త : బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానం ఆచరించి, శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంతో పాటు శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించు కోవడంతో దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో నిండిపోయింది.కొందరు భక్తులు కోడెమొక్కును చెల్లించుకున్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

గొల్లపల్లి, ప్రభాతవార్త : అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు.శనివారం ఉదయం 7 గంటలకు కానిస్టేబుల్ వేణు,ఎస్సై సతీష్ చిల్వాకోడూర్ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన ముగ్గురు ట్రాక్టర్ యజమానులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను చిల్వాకోడూర్ శివారులో పట్టుకొని ట్రాక్టర్ యాజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# చెక్ పోస్ట్ వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

– సీఐ వెంకటేశ్వర్లు



రుద్రంగి, మార్చి 23, ప్రభాతవార్త:– రుద్రంగి చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉంటూ క్షుణంగా తనిఖీ చేయాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శనివారం సీఐ వెంకటేశ్వర్లు రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ, రిజిస్టర్ పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించ చడంతో పాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, అశోక్, చెక్ పోస్ట్ సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హోలీ ముందస్తు సంబరాలు



బుగ్గారం, ప్రభాతవార్త : బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి అకాడమీ హైస్కూల్ పాఠశాలలో శనివారం రోజు ముందస్తు హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దూడ జీవన్ మాట్లాడుతూ హోలీ వస్తుందంటే చాలు దేశమంతా పండుగే.దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇది ఒకటి.ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతు న్నాయి. హోలీ అంటే అగ్నిలేదా అగ్నితో పునీతమైనది అని అర్థం.హోలీని హోళికా పూర్ణిమగా కూడా వ్యవహరిస్తారు.ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజునన వచ్చే ఈ పండుగను హోలీ,కాముని పున్నమిగా జరుపుకుంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ శ్రుతి జీవన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా హోళి పండుగ వేడుకలు



భీమారం, ప్రభాతవార్త : భీమారం మండల కేంద్రంలో సిద్ధార్థ ప్రైవేట్ స్కూల్లో ముందస్తు హోలీ పండుగ వేడుకలు నిర్వహించారు.పిల్లలు ఆటపాటలతో రకరకాల రంగులతో హోలీ పండుగను జరుపుకున్నారు.పిల్లలతో ప్రతి యేట హిందూ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రకారం అన్ని రకాల పండుగలను పిల్లలతో జరుపుతామని సంస్కృతి సంప్రదాయాలతో కూడిన విద్యను నేర్పిస్తామని మంచి విలువలతో విద్యను అందిస్తూ సమాజంలోని స్థితిగతులను అధ్యయనం చేసే అలవాటును నేర్పుతామని కరస్పాండెంట్ పల్లికొండ గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోషణ పక్షోత్సవం ముగింపు



గొల్లపల్లి, ప్రభాతవార్త : గొల్లపల్లి మండలంలో పోషణ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంతో పాటు గుంజపడుగు గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.మమత మాట్లాడుతూ పోషణ బి.పడాయి బి కార్యక్రమంలో భాగంగా బాలింతలకు,చిన్నారులకు రక్తహీనత వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి వివరిస్తూ రక్తహీనతను నివారించడానికి తీసుకునే ఆహారం,గింజ దాన్యాలు తీసుకోవడం బాలింతలు గర్భం ధరించిన నుండి 1000 రోజుల వరకు తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్ల గురించి వారికి వివరించారు. గర్భవతులకు, శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన్న కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎల్లెంకి మమత,పొట్లవత్తిని సరోజన,వెన్నాడి హరిప్రియ,కనుకుట్ల ఉమ,జనుప జమున,బోజనపు అనంతలక్ష్మి,నక్క విజయ,ఎఎన్ఎం రజిత,ఆయాలు పంగ జ్యోతి,హంస, తిరుమల, నర్స మ్మ, పద్మ, రజిత, గర్భవతులు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన రాజ్‌ఠాకూర్

- రోడ్ల విస్తరణకే ప్రథమ ప్రాధాన్యత
- వ్యాపార సముదాయాల నిర్మాణాలు నిర్మిస్తాం
- రాజీవ్ హైవేపై సర్వీస్ రోడ్లకు అత్యంత ప్రాధాన్యత
- ఎవరూ ఏది చెప్పిన అభివృద్ధి విషయంలో నో కాంప్రమైజ్
- ఇది రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ నిర్ణయం



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎవ్వరు ఏది చెప్పిన అభివృద్ధి విషయంలో నో కాంప్రమైజ్. రాజ్‌ఠాకూర్ ప్రగతి మార్క్ చూపిస్తా. ఈ అయిదు సంవత్సరాల కాలంలో గోదావరిఖని పట్టణ న్ వ్ బ. ా వా న్ని వ ా ే్చ ం ద ు క ు ప్రయత్నం చేస్తా. రా వ ు గ ు ం డ ం నియోజక వర్గం అభివృద్ధి నా ఆకాంక్ష. నా స్వప్నం. నేను ఎమ్మెల్యేగా ఎంత చేయాలో అంత వరకు చేసి చూపిస్తా అని కృత నిశ్చయంతో ఉన్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. రామ గుండం అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రధాన కేంద్రం అయిన గోదావరిఖని పట్టణంలోని వివిధ వ్యాపార కూడలిలో రోడ్ల వెడల్పు కార్య క్రమం విజయ వంతంగా పూర్తి చేసి ఏ ఒక్క చిన్న వ్యాపారికి కూడా నయా పైసా నష్టం జరగకుండా ప్రతి ఒక్కరూ సంతృప్తి చెందే విధంగా అందరికీ ఇందులో ఎవరూ మధ్యవర్తులు లేకుండా అందరికీ న్యాయం చేయడానికి కృషి చేస్తున్నారు. అలాగే బసంతనగర్ దగ్గరి హెచ్‌కెఆర్ రాజీవ్ రహదారి టోల్ గేట్ నుంచి గంగానగర్ గోదావరి నది వరకు సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించాలనే సంకల్పంతో ఉన్నారు. ఈ విషయంలో కూడా రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. ఇందులో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని, ప్రజలకు ఉపయోగపడే చిన్న పని అయిన ఎంత పెద్ద పని అయిన ప్రజల సౌకర్యం కోసం నిలబడతానని, ఏ ఒక్కరి మధ్యవర్తిత్వం పని చేయదని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అంటున్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన పనులు చేయడం తన బాధ్యత అని, ఖచ్చితంగా అమలు చేస్తానని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా స్త్రీ సాధికారత కేంద్రంసమన్వయంతో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 ఎంటిపి యాక్ట్ గురించి రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టిబి సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, జిల్లా స్త్రీ సాధికారత కేంద్రం

జెండర్ స్పెషలిస్ట్ సిహెచ్.స్వప్న, డిపిహెచ్‌ఎన్ఓ డోరకమ్మ, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్లు, టిబి జిల్లా నోడల్ పర్సనల్ ప్రతాప రెడ్డి, సిహెచ్ఓ ఎ.మధుసూదన్, హెచ్ఇ డిపిపిఎం ప్రభాకర్, డిపిఓ రాజేందర్ తదితరులున్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి సఖి వన్ స్టాఫ్ సెంటర్‌లో పెద్దపల్లి న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హనుమంత్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్న శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్, లీగల్ ఎయిడ్ సెల్ కౌన్సెల్ న్యాయవాదులు పంగ శంకర్, కోరండ్ల సంకీర్తన, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్ ఖాన్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, ఎంప్లాయిస్ సుమతి, సిడిపిఓ కవిత, ఎస్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యం-సిడిపిఓ సబిత



మానకొండూర్, ప్రభాతవార్త :

గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని ఐసిడిఎస్ సిడిపిఓ సబిత తెలిపారు. శనివారం మండలంలోని కొండపల్కల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ సబిత పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న చిరుధాన్యాలు, పౌష్టికాహారంపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. ముందుగా గర్భిణీ, బాలింతలకు శీమంతాలు, అన్నప్రాసన నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ఏసిడిపిఓ అరవింద్, ప్రసన్న, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి సఖి వన్ స్టాఫ్ సెంటర్‌లో పెద్దపల్లి న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హనుమంత్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్న శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్, లీగల్ ఎయిడ్ సెల్ కౌన్సెల్ న్యాయవాదులు పంగ శంకర్, కోరండ్ల సంకీర్తన, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్ ఖాన్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, ఎంప్లాయిస్ సుమతి, సిడిపిఓ కవిత, ఎస్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## గాయత్రి విద్యానికేతన్‌లో హోళీ సంబురాలు



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు హోళీ వేడుకలను శనివారం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఒకరిపై ఒకరు సహజ రంగులను చల్లుకుంటూ ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ హోళీ సందర్భంగా మనం పూసుకునే రంగులు జీవిత ప్రయాణంలో మనకు ఎదురయ్యే వివిధ దశలను, అనుభవాలను తెలిపే ప్రతీకలు అన్నారు. దీపావళి తరువాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటని తెలిపారు. ఈ పండుగ సత్యం యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందు పురాణాలు తెలుపుతున్నాయని అన్నారు. వేసవిలో ప్రబలే జ్వరం, జలుబు వంటి సమస్యలు కొన్ని ఔషద మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల వాటి వ్యాప్తి తగ్గుతుందనేది శాస్త్రీయ వాదన అన్నారు. అనంతరం పిల్లలు అందరూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంతో ఒకరికి ఒకరు హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం

- ఏర్పాటు చేయడం అభినందనీయం
- కాంగ్రెస్ సిరిసిల్ల ఇన్‌ఛార్జి కేకే




ముస్తాబాద్, ప్రభాతవార్త.

వేసవిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం జైహనుమాన్ ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. జై హనుమాన్ ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని వాహనదారులు, ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల జైహనుమాన్ ట్రాలీ ఆటో యూనియన్ నాయకులను అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, నాయకులు దీటి నర్సింహులు, బాల్ రెడ్డి, ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలున్నారు.

# బూడిద లారీలతో ఇబ్బందులు

**పాలకుర్తి, ప్రభాత వార్త:**



రాజీవ్ రహదారి పైన నిత్యం నడుస్తున్న బూడిద లారీలతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. ఎన్టిపిసి యాష్ పాండు నుండి వందల లారీలు రోజు బసంత్ నగర్ మీదుగా కరీంనగర్, పెద్దపల్లి ఇతర ప్రాంతాలకు బూడిద రవాణా చేస్తుంటాయి. కేవలం నామమాత్రంగా తార్ పాలిన్ గా పిలువబడుతున్న గ్రీన్‌షెడ్ నెట్స్, ఇతర కవర్లు పైన కప్పి రవాణా సాగిస్తున్నాయి. రంధ్రాలు పడి ఎక్కడికక్కడ చిరిగిపోయిన కవర్ల గుండా బూడిద మొత్తం రోడ్ల మీద పడి వెనుక వెళ్లే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. అలాగే బస్టాండ్ వంటి ఇతర కూడలి వద్ద నిలబడ్డ ప్రయాణికులకు పిల్లలకు బూడిద కళ్లల్లో పడి మంటలు మండుతున్నాయి. అతి వేగంగా ఈ లారీలు వెళ్తుండడం వల్ల బూడిద విపరీతంగా పడిపోతుంది. దీని ద్వారా హోటళ్ళు, ఇతర వ్యాపారాల నిర్వాహకులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నా,రు. బూడిద గాలిలో లేవకుండా నీటితో తడపాల్సి ఉన్నప్పటికి ఆచరణలో అమలు కావడం లేదు. అడిగే వారు లేరనే విధంగా ఈ లారీలు రోడ్డు మీద నడుస్తుండడంతో సంబంధిత రవాణా శాఖ అధికారులు గానీ ట్రాఫిక్ పోలీసులు గాని స్పందించడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.




సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## మిల్లెట్ ఆహారం పై అవగాహన కార్యక్రమం



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

వేములవాడ మండలంలోని నూకలమర్రి గ్రామంలో శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 1,2వ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు సంయుక్తంగా ఘనంగా పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు నందిని, సునీతలు మాట్లాడుతూ.... చిరు ధాన్యాలతోనే పిల్లలకు పౌష్టిక ఆహారం అందుతుందని, చిరు ధాన్యాలను క్రమం తప్పకుండా అందించాలని సూచించి మిల్లెట్ ఆహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా మల్లవ్వ, ఆశా కార్యకర్త లత, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ వెంకటలక్ష్మీ జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ నిర్మాణం



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామంలో నిర్మించే నూతన దేవాలయాల వద్ద స్వర్గీయ గర్రెపల్లి నారాయణ వెంకటలక్ష్మీల జ్ఞాపకార్థం వారి కుమారులు గర్రెపల్లి సంపత్‌కుమార్, మనోహర్, వెంకటేశ్వర్లు, దయానంద్, రత్నాకర్‌లు వాటర్ ప్లాంట్ నిర్మాణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎక్కడ ఉన్న జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తుల మనోహర్‌రావు, గోనె శ్యామ్, గ్రామస్థులు దోమటి రవి, బొలమల్ల శంకర్, గాదర్ల శ్రీనివాస్, ముద్దసాని రాజేశం, గాదర్ల వెంకటేష్, అలుగువెల్లి రమణారెడ్డి, సంపత్‌రెడ్డి, రాజిరెడ్డి, ముద్దసాని సమ్మయ్య, సంగని తిరుపతి, తదితరులు ఉన్నారు.

## వార్తకు స్పందన సిట్టింగ్ స్క్వాడును ఏర్పాటు చేసిన విద్యాశాఖ అధికారులు

**ఎలిగేడు, ప్రభాతవార్త :**


ఎలిగేడు పదవతగరతి పరీక్షా కేంద్రంలో జోరుగా మాస్ కాపీ

ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవతరగతి పరీక్షా కేంద్రంలో శనివారం వార్త దినపత్రికలో పదవ తరగతి పరీక్షల్లో మాస్ కాఫీ అనే శీర్షికన వచ్చిన వార్తకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీఈవో మాధవి విచారణ చేసి సిట్టింగ్ స్క్వాడును నియమించినట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మాస్ కాపింగ్‌కు అవకాశం లేదని విచారణలో తెలినట్లు తెలిపారు. ఎలిగేడు పరీక్ష కేంద్రంలో విచారణ చేయకుండానే మాస్ కాఫింగ్ జరగడం లేదని వార్తకు కండన ఇచ్చినట్లు సమాచారం.

## అంగన్‌వాడీ కేంద్రాల పరిధీలో పోషణ పక్వాడా



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట, లింగంపల్లి, బొల్లారం అంగన్‌వాడీ కేంద్రాల పరిధీలో పోషణ పక్వాడాలో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిర్మలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిరు ధాన్యాలతో తయారు చేసిన వంటకాలపై అవగాహన కల్పించడం, అలాగే సాంప్రదాయ వంటలు, స్థానిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. గర్భిణీ బాలింతలలో రక్తహీనత పిల్లలలో కలిగే పోషకాహార లోపం వలన కలిగే నష్టాల గురించి పిల్లల తల్లులకు, కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వాణిశ్రీ, అమృత, జూలీ, భారతి, హెల్త్ డిపార్ట్‌మెంట్ జి. సుజాత, పి. విజయ, ప్రవళిక, పిల్లల తల్లిదండ్రులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఆర్ఎంపి వైద్యునికి ఆర్థిక సహాయం



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు బొద్దుల సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తన తోటి వైద్యునికి ఆర్థిక సహాయం అందించాలనే ఆలోచనతో మండల ఆర్ఎంపి వైద్యులంతా కలిసి మృతుని కుటుంబానికి శనివారం 30వేలు అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ రాజు, జిల్లా సంఘ నేత ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, కార్యదర్శి అంజి బాబు, కోశాధికారి రాజేష్, గౌరవ అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం



**జూలపల్లి, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో తేది 24,03,2024 ఆదివారం రోజున ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలించచడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, అవగాహన కల్పిస్తూ గ్రామంలో వైద్యసిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తాం.. ఎంపిడివో

**కమలాపూర్, ప్రభాత వార్త:**



హన్మకొండ జిల్లా కమలాపూర్ గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామని కమలాపూర్ ఎంపిడివో గుండె బాబు అన్నారు. శనివారం ఎంపిడివో బాబు ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ఏఈ సుభాష్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రమణ రెడ్డి లు గ్రామంలో ఉన్నటువంటి బావులను పరిశీలించారు. వెంటనే గ్రామంలో ఉన్నటువంటి బావులను శుభ్రం చేసి నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎంపిడివో బాబు స్పష్టం చేశారు.

## ఉపాధి కూలీలపై కందిరీగల దాడి

**జూలపల్లి, ప్రభాతవార్త :**



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున ఎస్సారెస్పీ కెనాల్ పనిచేస్తుండగా ఇద్దరు ఉపాధి కూలీలకు కందిరీగలు కుట్టడం వల్ల వారిని వైద్య నిమిత్తము ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకురావడం జరిగింది. కందిరీగలు కుట్టిన మెండ రాజవ్వను మెరుగైన వైద్యం కోసము కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకుపోవడం జరుగుతుంది. మెండ రాజవ్వకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడం జరుగుతుంది.

# యువత సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి

**- జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్‌కుమార్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** యువత తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్‌కుమార్ సూచించారు. సఖి వన్ స్టాప్ సెంటర్‌లో పెద్దపల్లి న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్, లీగల్ ఎయిడ్ సెల్ కౌన్సెల్ న్యాయవాదులు వంగ శంకర్, కోరండ్ల సంకీర్తన, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్ ఖాన్, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేట్ స్వప్న, ఎంప్లాయిస్ సుమతి, సిడిపిఓ కవిత, ఎస్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. సఖి సెంటర్ యొక్క విధి విధానాలను తెలిపారు. సమాజంలో మహిళలు సమస్యలను సఖి సెంటర్‌కు వచ్చి తెలిపినట్లయితే వాటి పరిష్కారం అయ్యే విధంగా సహాయం చేస్తారని తెలిపారు. స్టూడెంట్స్ ఎవరికైనా




పారా లీగల్ వాలంటీర్‌గా ఇంట్రెస్ట్ ఉంటే వారు జిల్లా న్యాయ సేవా ఆఫీస్‌కు వచ్చి వారి పేర్లు నమోదు చేసుకుంటే వారికి ట్రైనింగ్ నిర్వహించి, వారికి ఐడెంటిటీ కార్డ్స్ ఇస్తారని తెలిపారు. అలాగే యువత మత్తుకు బానిసలు కావద్దని, సన్మార్గంలో నడవాలని సూచించారు.

## టిబి నిర్మూలనలో ఉత్తమ సేవలకు గుర్తింపు

**- చికిత్స పర్యవేక్షకులు తిరుపతికి పురస్కారం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి టిబి యూనిట్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను పురస్కారం లభించింది. ప్రతి ఏటా మార్చి 24న జరుపుకునే క్షయ వ్యాధి నిర్మూలన 2024 వేడుకలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి టిబి యూనిట్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి వ్యాధి నిర్మూలనలో భాగంగా అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.సుధాకర్‌ల చేతుల మీదుగాఉత్తమ ప్రతిభ పురస్కారం అందుకున్నారు. తిరుపతి సేవలను అభినందిస్తూ ప్రశంసలు అందించారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ కె.ప్రమోద్ కుమార్, పిఓ అండ్ టిబి డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, ఎంఓ డాక్టర్



అభినయ్, వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్ కుమార్, టి.కీర్తన, డిపిహెచ్‌ఎన్‌ఓ దొర్కమ్మ, డిప్యూటీ డెమో ఎస్.వెంకటేశ్వర్, సిహెచ్.దయామణి, హెచ్ఇ మధుసూదన్, సిహెచ్‌ఓ ప్రతాప్ రెడ్డి, హెచ్ఇ తిరుపతి రెడ్డి, హెచ్ఇఓ టి.రాజేష్, ఆశాలు, ఎఎన్ఎంలు తదితరులున్నారు.

# సింగరేణి కార్మికునిగా పార్లమెంట్ బరిలోకి కొప్పుల ఈశ్వర్

**- ఆశీర్వదిస్తే... కార్మిక పక్షపాతిగా ఉంటా**

**- బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సింగరేణి కార్మికునిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న తనను కార్మిక వర్గం ఆశీర్వదించి, తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే కార్మిక పక్షపాతిగా ఉంటూ కార్మిక సమస్యలను పార్లమెంట్ స్థాయిలో చర్చిస్తానని రాష్ట్ర మాజీ మంత్రి, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం సాయంత్రం గోదావరిఖని బిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి వస్తున్న వంశీకృష్ణ కార్పొరేట్ సంస్థకు చెందిన అధిపతని, తాను మాత్రం సింగరేణి కార్మికుడినని, ఎవరూ కావాలో కార్మికులు నిర్ణయించుకోవాలని ఆయన తెలిపారు. సింగరేణి కార్మికునిగా, కార్మిక కుటుంబం నుంచి వచ్చిన తనకు కార్మికుల సమస్యలపై అవగాహన ఉందని, కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన ఇన్‌కంట్యాక్స్ లాంటి సమస్యలతోపాటు కార్మికుల హక్కులపై కూడా తనకు అవకాశం ఇస్తే పార్లమెంట్ స్థాయిలో మాట్లాడుతానని తెలిపారు. దేశంలో అత్యంత సంపన్న వర్గాలకు చెందిన వెంకటస్వామి మనవడు అవసరం కోసం పోటీ చేస్తున్నాడే తప్పితే ప్రజల మీద ప్రేమతో కాదని, ప్రజలు, కార్మికులు ఈ విషాన్ని గమనించాలని అన్నారు. సింగరేణి సంస్థలో దాదాపు పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు అనేక సౌకర్యాలు వర్తింపజేశారని ఆయన తెలిపారు. కార్మికులకు రద్దయిన డిపెండెంట్ ఉద్యోగాలు పునర్ ప్రారంభించి, దాదాపు 15వేల మంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మికులకు లాభాల వాటా, గృహ నిర్మాణం కోసం




10లక్షల వడ్డీ లేని రుణం లాంటి అనేక ఆర్థిక ప్రయోజనాలు కల్పించే విధంగా కెసిఆర్ కార్మికులకు అనేక కోల్ ఇండియా స్థాయిలో లేని సౌకర్యాలు వర్తింపజేశారని అన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు తనకు అవకాశం ఇచ్చి, ఆశీర్వదించి, గెలిపిస్తేప్రతి కార్మికుడు పార్లమెంట్ మెంబర్‌గా గర్వపడేలా అవకాశం వస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్, సీనియర్ నాయకుడు పిటి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, తోడేటి శంకర్ గౌడ్, మెతుకు దేవరాజ్, అచ్చ వేణు, నారాయణదాసు మారుతి, మాదాసు రాంమూర్తి, కార్పొరేటర్ కవిత సరోజన, కన్నూరి సతీష్, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి తదితరులున్నారు.

## వేములవాడలో సాయుధ బలగాల కవాతు

**- ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**వేములవాడ, ప్రభాతవార్త:** శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తమ ఓటు హక్కు ధైర్యంగా, స్వేచ్ఛగా వినియోగించుకునేలా వారిలో నమ్మకం, భరోసా భద్రత కలిగేలా శనివారం జిల్లాలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ అన్నారు. వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ బస్టాండ్ నుంచి గుడి నుంచి బద్ది పోచమ్మ ఆలయం, పోలీస్ స్టేషన్ మీదుగా చెక్కపల్లి బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ వరకు ఫ్లాగ్ మార్చ్ సాగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు, ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు



అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లాలో ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేగాక జిల్లా పరిధిలో డైనమిక్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, 50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ తీసుకు వెళ్తే అట్టి నగదు సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందని అన్నారు. ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకు వెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని, ప్రజలు వాహనాల తనిఖీకి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు కరుణాకర్, శ్రీనివాస్, ఎస్ఐలు పృథ్వీధర్ గౌడ్, అంజయ్య, రాజు, జిల్లా పోలీసు బలగాలు, కేంద్ర సాయుధ బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి గణితం పరీక్షకు 7,716 మంది హాజరు

**- డిఈఓ డి.మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 10వ తరగతి గణితం పరీక్షకు 7,716 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శనివారం నిర్వహించిన పదవ తరగతి గణితం పరీక్షలో 7,728 మంది విద్యార్థులకు గాను 7,716 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.8శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 పరీక్ష కేంద్రాలు, డిఈఓ 5 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 3 పరీక్ష కేంద్రాలను సందర్శించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, గణితం పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డిఈవో మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

### ప్రతి ఒక్క మహిళా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై

# అవగాహన కలిగి ఉండాలి

**- మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క మహిళా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఎంపిడిఓ కార్యాలయంలోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో కుట్టు మిషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. టైలరింగ్ శిక్షణ పొంది ఉపాధి పొందే మహిళలను స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ కుట్టడానికి గుర్తించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెద్ద మొత్తంలో క్లాత్ కట్టింగ్ మిషన్లతో క్లాత్ కట్టింగ్ చేయడంపై రిసోర్స్ పర్సన్ అంజలి శిక్షణ ఇచ్చారు. అలాగే మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీసంధ్య మహిళలకు ఆర్థిక ద్రవ్యోల్బణంపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై పొదుపు నిర్వహణ బడ్జెట్‌పై వివరించారు. హెల్ప్‌లైన్ నెంబర్స్, సఖీ సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు, అంగన్‌వాడీ, సీనియర్ సిటిజన్స్ డిజిటల్ ఫైనాన్షియల్ లిటరసీ, సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. డిఆర్‌డిఓ రవీందర్, ఎడిఆర్‌డిఓ రవికుమార్‌లు శిక్షణను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎపిఎం కళ్యాణి, జిల్లా సమైక్య అధ్యక్షులు సరస్వతీ, మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయా అరుణ, మహిళలు పాల్గొన్నారు.

## పశు సంరక్షణపై చర్యలు

**మెట్‌పల్లి, మార్చి 23,క ప్రభాతవార్త:** పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, వేసవి దృష్టిలో పెట్టుకొని పశువులకు ముందస్తుగా టీకాలు వేయడం జరుగుతుందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బక్కయ్య పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలోని వేంపేట గ్రామంలో పశు సంవర్ధక శాఖ, కోరుట్ల పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, ఉచిత పశువైద్య శిబిరాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. బక్కయ్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 287 పశువులకు గాలి కుంటూ నివారణ టీకాలు, పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించినట్లు మండల పశు వైద్య అధికారి డాక్టర్ మనీషా తెలిపారు. గాలికుంటు వ్యాధి ప్రధానంగా గాలి, వ్యాధి గ్రస్త పశువుల స్రావాలతో కలిసిన గడ్డి ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులకి జ్వరం, నోట్లో, కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడి నోటి నుండి చొంగ కారడం, మేత సరిగా తినక నీరసించి పోయి పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోవడం జరుగుతుంది. కావున 4 నెలల పైబడిన పశువులకి టీకాలు వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.పరశురాం, డా.విశాల్ మరియు తదిదరులు పాల్గొన్నారు.



## శాతవాహన వికల్ప 2024, ఆరోహణ 2024 ఓవరాల్ ఛాంపియన్షిప్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కైవసం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** గత గురువారం కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ వారు నిర్వహించిన మేనేజ్‌మెంట్ మీట్ ఆరోహన్ 2024లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వివిధ అంశాలలో జరిగిన పోటీలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఆరోహణ-2024లో నిర్వహించిన 7 అంశాలలో బిజినెస్ క్విజ్, ఆడ్‌మేకింగ్, రోల్ ప్లే, తదితర 6 అంశాలలో ప్రతిభ కనరచారని, దీనితో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నారని తెలిపారు. అలాగే మార్చి 14వ తేదిన నిర్వహించిన వికల్ప 2024 ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కూడా గెలుచుకున్నారని, చదువుతో పాటుగా వివిధ అంశాలలో శిక్షణ, నైపుణ్యాలను మెరుగు దిద్దేలా తమ బోధన ఉంటుందని, మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌ల వలన విద్యార్థులలో నిర్వహణ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలలో పాటు సమన్వయం పెరుగుదలకు దోహదపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, మేనేజ్‌మెంట్ విభాగం, కామర్స్ విభాగం అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.







## నవాబుపేట గ్రామంలో కేంద్ర బలగాల పోలీస్ కవాతు



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం రోజున సాయంత్రం సమయంలో చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కేంద్ర బలగాల కవాతు నిర్వహించినట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, గ్రామాల్లో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నా తప్పని సరిగా పోలీస్ శాఖ ముందస్తు అనుమతి తీసుకోవాలని, వాహనాల తనిఖీలో భాగంగా నిబంధనలకు మించి ఎక్కువ మొత్తంలో డబ్బు తీసుకువెళ్తే క్రమంలో ఎన్నికల నియమావళి పాటించాలని, తగిన కారణాలతో కూడిన ఆధారాలు చూపించాలని ఎస్సై కోరారు. ముఖ్యంగా గ్రామాలలో బెల్ట్ షాప్‌ల నిర్వహణకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతుల లేవని, ఒకవేళ నిబంధనలు అతిక్రమించి బెల్ట్ నిర్వహిస్తే వారిపై చట్టపర కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక సోషల్ మీడియాలో పార్టీల మీద, నాయకుల మీద, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు చేసినా, వాట్సప్ గ్రూపుల్లో అలజడి సృష్టించిన వారితో బాటు గ్రూపు అడ్మిన్లపై కూడా చట్టపర చర్యలు తప్పవని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బండి రాజేష్ తెలిపారు.

# మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలు జరుగబోతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలపై, నాయకులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ చౌరస్తాలో సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్లకార్డులతో, మోడీ వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ నిరంకుశ విధానాలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తిపిప కొట్టాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిని ఎదుర్కొనే శక్తి లేక ఇలాంటి అరెస్టులు, దాడులు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సృజన్‌కుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్, సిపిఐ, సిపిఎం నాయకులు పైడిపల్లి రాజు, కే.మల్లవ్వ, కే.బుచ్చన్న, తిప్పారపు సురేష్, జి.తిరుపతినాయక్, పుల్లెల మల్లయ్య, గజ్జల శ్రీకాంత్, బి.మహేందర్, రాయికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బ్లూ బెల్స్ స్కూల్‌లో ఘనంగా హోలీ వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి హోలీ యొక్క విశిష్టతను అందరికీ తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో చిన్నారులందరూ రంగులు చల్లుకొని, డ్యాన్స్‌లు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలకు అరుదైన గౌరవం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సిబిఎస్ఈ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆర్య భట్ట గణిత ఛాలెంజ్ పోటీలలో భారతదేశ వ్యాప్తంగా 5,54,000 మంది విద్యార్థులు పాల్గొనగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 100 మంది విద్యార్థులను ఎంపిక చేయగా అందులో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ముగ్గురు 10వ తరగతి విద్యార్థులు జి.హర్షికాంత్, బి.విశాల్ రెడ్డి, సిహెచ్.లక్ష్మీ హాసినిలు స్థానం సాధించారు. ఈ ప్రదర్శనకు గాను సిబిఎస్ఈ బోర్డు పారమిత హెరిటేజ్ పాఠశాలకు గణితశాస్త్ర ప్రమోషనల్ స్కూల్‌గా ప్రకటిస్తూ మెరిట్ సర్టిఫికేట్‌ను అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. పాఠశాలకు సిబిఎస్ఈ బోర్డు నుండి ఇలాంటి గౌరవం దక్కడం ఎంతో గర్వ కారణమని, ఈ ఘనత సాధించడానికి కృషి చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్స్ రశ్మిత, అనుకర్‌రావు, ప్రసూన, వినోద్‌రావు, వియుఎం ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్త రాము, గైడ్ టీచర్ ఈ.సంపత్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహా భీమ్ యాత్రను జయప్రదం చేయాలి

**- కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భీమ్ యాత్ర కరపత్రాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14న ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు కిసాన్ నగర్ నుండి కోర్టు చౌరస్తా వరకు భీమ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో ఈ యాత్ర కిసాన్ నగర్ లక్ష్య స్కూల్ నుండి టవర్ సర్కిల్, బస్టాండ్, గీతా భవన్, ఐబి చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, కొమ్ముల కరుణాకర్, గసికంటి దీపక్, మాతంగి సుమిత్, ఆసంపెల్లి వినయ్‌సాగర్, దాసరి సాయిచరణ్, తాండ్ర రాకేష్, ఎనుగందుల కళ్యాణ్, దాసరపు వంశీ, ఇటుకల దేవిడ్, కటుకూరి శ్రీకృష్ణ, జయాకర్, చంటి, అజయ్, ప్రభాస్, రతన్, గణేష్, శేఖర్, సిద్ధు పాల్గొన్నారు.

## ప్రతి బూత్ స్థాయిలో ఐదుగురు చురుకైన వారికి అవకాశం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, బూత్ స్థాయిలో చురుకైన ఐదుగురు సభ్యులకు అవకాశం కల్పించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్‌లు, నగర కమిటీతో సమావేశం ఏరావటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని, సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు ఇంకా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఓటు బ్యాంక్‌గా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్‌కుమార్, శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, జీడి రమేష్, అస్తపురం రమేష్, కమ్రొద్దీన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, ఎండి.చాంద్‌పాషా, శేహెన్న, పెద్దిగారి తిరుపతి, కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీ పాఠశాలలో ముందస్తు హోళీ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఆర్విన్‌ట్రీ పాఠశాలలో శనివారం ముందస్తు హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు తమ చేతి ముద్రలను వేసి రంగురంగులతో పాఠశాల ఆవరణను అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాలల చైర్మన్ బి.రమణరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి హాజరై విద్యార్థులకు రంగులను పూసారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హోళీ పండుగను జాగ్రత్తగా జరుపుకోవాలని, ప్రకృతి సిద్ధమైన రంగులనే వాడాలని అన్నారు. జాగ్రత్త పాటించనట్లయితే, హానికరమైన రంగులను వాడినట్లయితే చర్మవ్యాధులు, కంటికి సంబంధించిన వ్యాధులు వస్తాయని జాగ్రత్తలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సహజ రంగులను పూసి హోళీ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. విద్యార్థుల కేరింతల మధ్య కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.

## అచీవర్స్ పాఠశాలలో ఉల్లాసంగా హోలీ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో హోలీ వేడుకలను చాలా ఉల్లాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాలుష్య, రసాయన రహిత రంగులను చల్లుకొని హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రసాయన సహిత రంగులను చల్లుకోవడం వలన జరిగే అనర్థాలను వివరించి, మేము సహజ పద్ధతిలో తయారు చేసినటువంటిరంగులను చల్లుకొని వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 17 పార్లమెంట్ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ మొదట గెలిచేది.. కరీంనగర్ ప్రాంతమే..

## దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవి రద్దు చేయాలి : ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ టికెట్ మీద ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన దానం నాగేందర్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరాడని, ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల జాబితాలో ఆయన పేరు ఉందని వెంటనే ఆయనను ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి వాడివేడిగా దానం నాగేందర్‌పై నిప్పులు చెరిగారు. శనివారం కరీంనగర్‌లో హుజురాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యాకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన అవసరం తెలంగాణ స్పీకర్‌కు ఉందని వెంటనే దానం నాగేందర్‌పై సస్పెన్షన్ వేటు వేయాలన్నారు. దానం నాగేందర్ విషయంపై ఇటీవల స్పీకర్‌ను కూడా కలిసామని, కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆడియో లీక్ అయిందని, దానిలో హుజురాబాద్ నియోజకవర్గం తరుపున ప్రజలు తనను ఎన్నుకున్నప్పటికి కళ్యాణలక్ష్మి చెక్కుల పంచకుడా చేయడానికి హుజురాబాద్ ఆర్డివో, ఎమ్మార్వోలకు ఫోన్ చేసి బెదిరించడం సిగ్గుచేటన్నారు. మం త్రి వ్యవహార శైలి బాగాలేదని, ఇలా చేయడం మంచి పద్ధతి కాదని కౌశిక్‌రెడ్డి అన్నారు.

ఆ ఆర్డివోపై సిఎస్‌కు ఫిర్యాదు చేసానని మంత్రి చెబుతున్నారని, అసలు ఆర్డివోను బదిలీ చేయడం కంటే మంత్రినే ఎందుకు భర్తరఫ్ చేయకూడదని ఆయన ప్రశ్నించారు. కరీంనగర్ గడ్డమీద నుంచి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాల్ విసురుతున్నానని అసలు ఆర్డివోకు నాకు ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణ జరగలేదని, ప్రభుత్వం మీదే కదా తనకు ఆడియోకు ఫోన్ కాల్ సంభాషన్ జరిగిందో లేదో తేల్చలన్నారు. ఆడియో లీక్ చేసింది ఆర్డివో కాదని, మంత్రి ఆఫీస్ నుంచే ఆడియో లీక్ అయిందని కౌశిక్‌రెడ్డి అన్నారు. మంత్రి ఆఫీస్ నుంచి లీకైన సంభాషణకు అమాయకులైన ఆర్డివో, ఎమ్మార్వోలపైన కక్ష సాదింపు చర్యలు ఎందకని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి విషయంలో ఆవేశానికి లోను అవుతున్నారని ప్రజలతో మాట్లాడే తీరు కూడా బాగాలేదని, గతలో ఇలాంటివి చేస్తేనే తను ఉన్న ఏరియాలో కూడా 20 ఓట్లకు మించలేదని అన్నారు. ప్రజలు ఒక గొప్ప అవకాశం ఇచ్చారని, దానిని మంత్రి పొన్నం ప్రబాకర్ సద్వినియోగం చేసుకోవాలే తప్ప ప్రజలతో అసభ్య పదజాలం, ప్రజలు విసిగించుకునే పనులు మానుకోవాలన్నారు. మంత్రి మాటలు విని అధికారులు పనిచేస్తే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లే అవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికి అదికారులచే కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేపించారని, అయినప్పటికి ప్రజలకు లబ్ది చేకూరుతుందని ఏమి అనలేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం కూడా ఇచ్చి ఉంటే బాగుండేదని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రబాకర్ పోలీసులకు ఇవ్వాల్సిన పిఆర్సితో పాటు అలవెన్స్ ఇప్పించేలా కృషి చేయాలి తప్ప మంత్రి పదవి ఉంది అని ఎగిరెగిరి పడితే ఒరిగేదేమి లేదన్నారు. తెలంగాణలోని 17 ఎంపి స్థానీలలో కరీంనగర పార్లమెంట్‌లో బిఆర్ఎస్ జెండా మొదటగా ఎగరబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు. లక్ష మెజార్టీతో కూడా గెలవబోతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కేసిఆర్‌ను ఎందుకు ఓడించామా.. అని బాధపడుతున్నారని ఆయన అన్నారు. కేసిఆర్ పాలనలో ఒక ఎకరం కూడా ఎండిపోలేదని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, యువకులు బిఆర్ఎస్ పార్టీవైప చూస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇచ్చిన ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు ఇచ్చి తాము ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో భారీ ఆందోళన చేపడుతామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండి శ్రీనివాస్, కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో.. యాగశాల, అగ్నిప్రతిష్ట, మహా గణపతి హోమాలు వైభవంగా జరిగాయి



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

అపరశబరిమలైగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో రెండోవ రోజు 25వ వార్షికోత్సవ రెండోవ పుష్కర మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా ఈహలోక వైకుంఠాన్ని తలపించే విధంగా సప్తవర్ణాల పుష్పాలు, విద్యుత్ దీపాలు, అరటిబొద్దులు, కొబ్బరి మట్టలతో ఆకాశమంత పందిళ్లు వేసి, భూదేవంతా పీటలు వేసి శనివారం ఆశేశంగా తరలివచ్చిన జంటలతో ఆగామ ప్రతిష్ట నిపుణులు, జ్యోతిష్య శాస్త్ర నిపుణులు బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో 16మంది బ్రాహ్మణోత్తములు వేద మంత్రోశ్చరణల మధ్య కన్నుల పండుగగా ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం 8.02 ని॥లకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి దంపతులు ఆశేశంగా తరలివచ్చిన అయ్యప్ప గురుస్వాముల సారథ్యంలో మంగళవాయిద్యాలు మారుమ్రోగుతుండగా ఓంకార ధ్వజరోహణం, గోపూజ, గణపతిపూజ, స్వస్తి పుణ్యవచనం, రక్షబంధనం, పంచగవ్య ప్రాశన, ఋత్విక్ వరణం, అంకుర్పారణ, అగ్నిమధనం, యాగశాల ప్రవేశం, ద్వార పూజ, షోడష స్థంభ పూజ, అఖండ దీపారాధన, నవగ్రహ్, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, సర్వతోభద్ర, మండపారాధన, బ్రహ్మకళశ స్థాపన, సహస్రకళశస్థాపన, కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమాలు ఉదయం దేదివ్యమానంగా జరుగగా, సాయంత్రం 5గంటల నుండి బ్రహ్మశ్రీ సి వెంకటేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో మహాగణపతి, నవగ్రహ స్థాపిత, దేవతా హోమములు, జలాధివాసము అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

ఉదయం మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ జయేందర్ గురుస్వామి దంపతులు పుట్టమట్టిని తీసుకువచ్చి యాగశాలలో సమర్పించారు. మధ్యాహ్నం ఆశేశంగా తరలివచ్చిన భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎల్లారెడ్డి గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, ఎనిమిండ్ల రాజేంద్ర ప్రసాద్, గురుస్వామి, కంకణాల సురేందర్‌రెడ్డి గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, వి మురళి గురుస్వామి, ఎ శ్రీధర్ గురుస్వామి, చిన్ని వెంకట్ రెడ్డి గురుస్వామి, సామాల వెంకట్, సహార శ్రీనివాస్ గురుస్వామి, ఎదులాపూరం అశోక్ గురుస్వామి, పి ప్రభాకర్ రావు గురుస్వామి, దామోదర్ గురుస్వామి, బ్రహ్మజీ గురుస్వామి, శివ గురుస్వామి, వేణు గురుస్వామి, బొల్లం తిరుపతి గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, జయప్రకాష్ గురుస్వామి, దాసు గురుస్వామి, సాంబయ్య గురుస్వామి, మధు గురుస్వామి, బోనగిరి రాజేందర్ గురుస్వామిలతో పాటు వెయ్యి మందికి పైగా భక్తులు హాజరైయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ మృతి



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పత్తిపాక శ్రీధర్(40) అనే ఫోటోగ్రాఫర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం హన్మకొండ లోని వివాహ వేడుకకు వెళ్ళి ప్రోగ్రాం కవర్ చేసి మధ్యాహ్నం సమయంలో ఇంటికి తిరుగుముఖం పట్టాడు. బావుపేట క్రాస్ వద్ద ఆగి క్రాస్ అవుతున్న నేపథ్యంలో వెనుక వైపు నుండి అతివేగంగా కారులో వచ్చిన ఎస్ఆర్ కాలేజ్ స్టూడెంట్స్ ఢీకొట్టడంతో బైక్ పై నుండి ఎగిరిపడ్డ ఫోటో గ్రాఫర్ శ్రీధర్ తలకు, శరీర భాగాలకు తీవ్రగా యాలతో సంఘటన స్థలంలోనే స్పృహ కోల్పో యాడు. వెంటనే అక్కడున్న స్థానికులు 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం కు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైనా వైద్యం కోసం హన్మకొండలోని గార్డెన్ హస్పటల్ కు తరలించి చికిత్స అందించారు. నిరుపేద కుటుం బమైన శ్రీధర్ మరణంతో కుటుంబం పెద దిక్కును కోల్పోగా సంఘటన స్థానికులను కలిచివేసింది. కాగా ఫోటోగ్రాఫర్ శ్రీధర్ కుటుం బానికి నియోజకవర్గ సీనియర్ నాయకుడు స్వర్గం రవి 5000 రూపాయలను ఆర్థికసాాయంగా అందజేశారు.

# హుజూరాబాద్ వార్త

# సిఎం రేవంత్‌ని కలిసిన మండల రెడ్డి సంఘం నేత..



వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందున శనివారం హైదరాబాద్‌లో కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, ఉపాధ్యక్షుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డితో పాటు వీణవంక మండలానికి చెందిన జిల్లా కార్యవర్గ సభ్యులు నల్ల కొండాల్ రెడ్డి, పెద్ది లక్ష్మి మల్లారెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన ప్రణవ్



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామపంచాయతీ పంప్ డ్రైవర్ తల్లి అదే గ్రామానికి చెందిన దూలం శ్యామ్‌లు మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అంతా హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం కార్యకర్తలకు పంపించగా వారు శనివారం మృతుల కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పంజాల సతీష్, తాళ్ళపల్లి సమ్మయ్య, చేపురి రాజు, పానుగంటి మధుకర్, వేణు, మోహన్ తో పాటు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర సమితికి స్వర్గం రవి రాజీనామా

కమలాపూర్, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి తన రాజీనామా లేఖను పంపించారు. హుజురాబాద్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని వీడి భారత రాష్ట్ర సమితిలో చేరిన స్వర్గం రవి ఎలాంటి పదవిని ఆశించకుండా ఆ పార్టీలో కొనసాగారు.



కాంగ్రెస్ పార్టీలో సుధీర్ఘకాలం పనిచేసిన స్వర్గం రవి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చాలా పనిచేశారని, అతి త్వరలోనే నియోజకవర్గంలోని తన అనుచరులను, ముఖ్య నాయకులతో సమాలోచన చేసి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# కమనీయం... రమనీయం

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

## – భారీగా తరలి వచ్చిన భక్త జన సందోహం

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం 11గంటల 45 నిమిషాలకు స్వామివారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ కల్యాణానికి గ్రామస్తులు కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ వేడుకల్లో జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, పొద్దు పొడువు లింగారెడ్డి, మ్యాకల ఎల్లయ్య, దప్పుల అశోక్, చిలక పెంటయ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు కటక మల్లేశం, ఏనుగుల లచ్చిరెడ్డి, చింతపల్లి మునీందర్ రెడ్డి, అంబాల శ్రీకాంత్, గడ్డం శ్రీనివాస రెడ్డి, కాసారపు గంగాధర్, గంప పవన్, లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, బుర్ర వెంకట గౌడ్, వికృతి శ్రీనివాస్, కొండ లక్ష్మణ్ గౌడ్, జలగం కిషన్ రావు, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతి రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# వివేక్‌ను విమర్శించే స్థాయి గోమాసకు లేదు

## బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

వివేక్ లాంటి నాయకున్ని విమర్శించే స్థాయి గోమాస శ్రీనివాస్‌కు లేదని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి గోమాస శ్రీనివాస్ ను హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం గోమాస శ్రీనివాస్ ప్రెస్‌కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి స్థాయిలో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ మాజీ సభ్యులు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్‌ను విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ఈ మేరకు ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గోమాస శ్రీనివాస్ మాటలను ఖండించారు. గోమాస శ్రీనివాస్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకొని, తాను ఒక పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల్లోకి పోవాలని సూచించారు. పెద్దపల్లి పార్లమెంట నియోజక వర్గంలో గత రెండున్నర, మూడు దశాబ్దాల కాలంగా వెంకటస్వామి, ఆయన కుటుంబీకులు ఈ ప్రాంతంలో అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు, పాఠశాల భవనాలు, పేద వారికి ఉచిత వైద్యం, అనేక ఆర్థిక సహాయం లాంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వివేక్ లాంటి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాన్ని విమర్శించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# క్షయవ్యాధిని నిర్మూలించడంలో క్షేత్ర స్థాయిలో పని చేసే ఎఎన్‌ఎంలు, ఆశాలదే ముఖ్య భూమిక

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

క్షయవ్యాధిని నిర్మూలించడంలో క్షేత్ర స్థాయిలో పని చేసే ఎఎన్‌ఎంలు, ఆశాలదే ముఖ్య భూమిక అని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ అన్నారు. ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పని చేస్తున్న క్షయ నివారణ కార్యక్రమం యొక్క సిబ్బంది, రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి అవగాహన సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు జె.అరుణశ్రీ మాట్లాడుతూ క్షయ వ్యాధిని 24 మార్చి, 2025 వరకు నిర్మూలించడంలో క్షేత్ర స్థాయిలో పని చేసే ఎఎన్‌ఎంలు, ఆశాలదే ముఖ్య భూమికని అన్నారు. క్షయ వ్యాధి లక్షణాల గురించి, ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి, ప్రజల్లో అవగాహన కల్పించాలని, అదేవిధంగా అంగన్‌వాడీ కార్యకర్_లు, స్వయం సహాయ బృందాల సహాయంతో అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను జిల్లా ౹జలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్మూలన సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో టిబి ప్రోగ్రాం అధికారి కెవి.సుధాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, ఫిజిషియన్ డాక్టర్ మల్లేశం, పెద్దపల్లి డాక్టర్ కె.శ్రీనివాస్, ధర్మారం డాక్టర్ శ్రీనివాస్ తదితరులున్నారు.



# ఖమ్మంపల్లిని సందర్శించిన డిఎల్‌పిఓ

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామాన్ని శనివారండిఎల్‌పిఓ శంకరయ్య సందర్శించారు. గ్రామంలో డ్రైనేజీల్లో చెత్తా చెదారం పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల భారీన పడుతున్నారన్న సమాచారం మేరకు ఆయన ఎంపిఓ వేణుమాధవ్‌తో కలిసి గ్రామంలో తిరిగి డ్రైనేజీలను పరిశీలించారు. పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని పరిశీలించిన ఆయన అధికారులు, పారిశుద్ధ్య కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి క్లోరినేషన్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# మంథని మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం

**ముత్తారం, ప్రభాతవార్త.**

ఇటీవల మంథని మున్సిపల్ చైర్ పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన ౹పెండు రమా సురేష్ రెడ్డిని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంథనిలోని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, నూతనంగా ఎన్నికైన సందర్భంగా శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలిపారు.



# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ ఠాకూర్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, నాయకులు జక్కుల దామోదర్ రావు, మార్క రాజు, మహిళా అధ్యక్షురాలు బండారి సునీత, సాంబయ్య, రాకేష్, అజయ్, సరోత్తం రెడ్డి తదితరులున్నారు.

# దేవాదాయ శాఖ కమిషనర్‌కు రాజన్న ప్రసాదం అందజేత



**వేములవాడ, ప్రభాతవార్త.**

నూతనంగా దేవాదాయ శాఖ కమిషనర్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించిన ఐఎఎస్ అధికారి ఎం.హన్మంత రావును హైదరాబాద్‌లో వేములవాడ రాజన్న క్షేత్రం ఈఓ డి.కృష్ణ ప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట వేద పండితులు, ఆలయ పర్యవేక్షకులు నాగుల మహేష్, సిసి ఎడ్ల శివ సాయి ఉన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

అనారోగ్య కారణాలతో గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి నదిలో దూకి చనిపోదామని యత్నించిన మంచిర్యాల జిల్లా సిసి నస్పూర్‌కు చెందిన రిటైర్డు సింగరేణి ఉద్యోగి అటుకపురం రాజయ్యను గోదావరిఖని బ్రిడ్జి వద్ద ఎస్ఎస్‌టి విధులు నిర్వహిస్తున్న గోదావరిఖని టూటౌన్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, కానిస్టేబుల్ రాజయ్యలు కాపాడారు. ఆత్మహత్యకు యత్నించిన ఆయనను కాపాడి, అతని సమస్యను తెలుసుకొని, అతని అల్లుడు జాగటి దుర్గాప్రసాద్, తమ్ముడు అటుకపురం ఎల్లయ్యకు అతన్ని అప్పగించారు.



చొప్పదండి వార్త

# ఎస్‌సి కార్పోరేషన్ చైర్మెన్‌కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ లెదర్ ఇండస్ట్రీయల్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో గాంధీభవన్ హైద్రాబాద్‌లో ఎస్సీ కార్పోరేన్ చైర్మెన్ మాదిగ చర్మకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరి ప్రీతమ్ కు రాష్ట్ర సంఘ వ్యవస్థాపక అద్యక్షులు పొత్తూరి రమేష్, సంఘ గౌరవ అద్యక్షులు డి. ఇమ్మాన్యుయేల్, ఏక్ సార య్య, మహిళా అద్యక్షురాలు ఇటికాల లత, ప్రధాన కార్యదర్శి మంచ వనజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదె కుమార్, ఉపాద్యాక్షులు చంద్రమౌళి, మారం పోశెట్టి, శనిగరం సంపత్, గాదెపాక భూమయ్య, కొండయ్య, చావనపల్లి వెంకటస్వామి, ఆరెల్లి నర్సయ్య, రామగిరి రాజేశం కుక్కల వెంకటరమణ, ఆర్ రమాదేవి, శ్రీనివాస్, సంతోష్, తదితరులు ఎస్సీ కార్పోరేషన్‌కు తెలంగాణలో వెంటనే లెదర్ఇండస్ట్రీయల్ కార్పోరేషన్‌ను నియమించి తెలంగాణ మాదిగ చర్మకార ఉత్పత్తిదారులకు తగు న్యాయం చేయాలని కోరారు. గత పది సంవత్సరాల నుండి ప్రభుత్వం కూడా మాదిగల పట్ల చిన్నచూపు చూసి చైర్మెన్‌ను నియమించడానికి చర్యలు తీసుకోకుంటే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాక తప్పదని అన్నారు. అన్ని కార్పోరేషన్‌లకు చైర్మెన్లను నియమించినట్లుగానే వెంటనే లీడ్ క్యాప్ చైర్మెన్‌ను నియమించాలని అన్నారు. లేని



పక్షంలో లీడ్‌క్యాప్‌నకు కేటాయించిన భూములు అన్యాక్రాంతమైతే దీని బాద్యత ప్రభుత్వమే వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్గోండ, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల నుండి చర్మకారులు 200 మంది పాల్గోన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



రామడుగు ప్రభాతవార్త:

ఈనెల మొదటి వారంలో వరంగల్ జిల్లా పైడిపల్లిలో తెలంగాణ రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆద్వర్యంలో 45వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్స్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కరీంనగర్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ జట్టు తరుపున బి సాయికృష్ణ, ఎం. చందదీప్, ఎం. చంటి ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 23 నుండి 27 వరకు మద్యప్రదేశ్ రాష్ట్రంలోని విదిష లో జరిగే పోటీలలో పాల్గోంటారని జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అద్యక్ష కార్యదర్శులు వీర్ల వెంకటేశ్వర్‌రావు, బసరవేణి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి క్రీడాకారుల ఎంపిక పట్ల డివైఎస్ఒ శ్రీకాంత్ ఒలంపిక్ అసోసియేషన్ అద్యక్ష కార్యదర్శులు నందలి మహిపాల్ జనార్దన్ వైస్ ప్రెసిడెంట్ కాసర్ల ఆనంద్‌కుమార్, రమణరావు, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్. ప్రభాకర్ కోచ్ మూల వెంకటేష్, ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ బాద్యులు పెద్దపల్లి కన్వీనర్ సురేందర్ సిరిసిల్ల జె. కృష్ణహరి, జగిత్యాల కన్వినర్ పెద్దబోయిన శ్రీనివాస్, ప్రేమ్, విద్యాసాగర్, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ఉత్తమ గాయకునిగా చీకట్ల లచ్చయ్య



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన చీకట్ల లచ్చయ్య రాష్ట్రస్థాయిలో ఉత్తమ గాయకుడిగా ఎంపికై నగదు పురస్కారాన్ని పొందారు. ఈ మేరకు గాజుల నందన్ స్మారకార్థం శివకేశవ భజనమండలి పర్యవేక్షణలో నిర్వహించిన రాష్ట్రస్థాయి భజన పోటీలలో చొప్పదండిలోని శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు వారి గానాన్ని వినిపించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందగా, ఉత్తమ గాయకునిగా చీకట్ల లచ్చయ్య ఎంపికై నగదు పురస్కారాన్ని పొంది పలువురి ప్రశంసాలను అందుకున్నారు. ఆయన గత కొద్ది సంవత్సరాలుగా శ్రీ హనుమాన్ భజన మండలిలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి అద్బుతమైన కంఠధ్వనితో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్బంగా చొప్పదండి పట్టణంలోని పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## గిర్వాణీలో ముందస్తుగా హోలి పండగ వేడుకలు



చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యా సంస్థల చైర్మెన్ కొండ గంగయ్య ఆద్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత ముందస్తు హోలి సంబరాలు నిర్వహించారు. ఈ హోలి పండుగ వసంత రుతువు ఆగమాన్ని సంకేతిస్తుందని అన్నారు. మన తెలుగువారు దీనిని వసంతోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. మత సామరస్య బేదాలు లేకుండా అందరు ఒక్కటే అనే భావనతో మా చిన్నారులు అనురాగం, అప్యాయతలతో కలిసిన పన్నీటి రంగుల జల్లులతో హోలి పండుగను చాలా ఆనందంగా జరుపుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హోలి పండుగ విశిష్టత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఆర్డినేటర్స్ సిరిపురం శ్రీనివాస్, కోడూరి నాగరాజు, ఉపాధ్యాయురాలు సుమలత, కీర్తిప్రియ, అక్షయ, సిరి చందన, శైలజ, విద్యార్థులు పాల్గోన్నారు.

## తల్లిపాలపై అవగాహన



రామడుగు ప్రభాతవార్త:

పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మండల కేంద్రంలో శనివారం అంగన్‌వాడిలు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గర్బవతులు పౌష్టికాహారం తీసుకుని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేశ్వరి, సిడిపిఓ కస్తూరి, ఏసిడిపిఓ సౌందర్య, సూపర్‌వైజర్ సుధారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి భజన పోటీల్లో శ్రీ హనుమాన్ భజన మండలికి ప్రథమ స్థానం



చొప్పదండి ప్రభాతవార్త:

కేశవపట్నంలో గాజుల నందన్ స్మారకార్థం శివకేశవ భజన మండలి పర్యవేక్షణలో జరిగిన రాష్ట్రస్థాయి భజన పోటీలలో చెందిన శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు పాల్గోని ప్రథమ స్థానంలో నిలిచి పదివేల పదహారు రూపాయలు నగదు బహుమతిని సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 భజన బృందాలు భజన పోటీలలో పాల్గోనగా చొప్పదండ కి చెందిన శ్రీ హనుమాన్ భజన మండలి సభ్యులు తమ భజన భక్తి పాటలతో చూపరులను నిర్వాహకులను ఆకట్టుకుని ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పోటీలలో చొప్పదండికి చెందిన చీకట్ల లచ్చయ్యకు ఉత్తమ గాయకుడిగా ఎంపికై 1016 రూపాయల నగదు బహుమతిని సాధించాడు. భజన పోటీలలో హనుమాన్ భజన మండలి సభ్యులు చీకట్ల లచ్చయ్య, డోలక్ రాజు, పిట్టల రఘుమోహన్, దండే కొమురయ్య, పూదరి రాములు, బత్తుల రవి, చిలకలూరి రాజన్న, మొలుమురి రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## వెదురుగట్టలో అన్నప్రసాన



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో అన్నప్రసాన కార్యక్రమాన్ని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించారు. గంగాధర ఐసిడిఎస్ ప్రాజేక్టు ఎసిడిపిఓ సౌందర్య ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు సిబ్బంది మహిళలు పాల్గోన్నారు.

## బాయేర్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కజొన్న లో రైతు క్షేత్ర ప్రదర్శన

చొప్పదండి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శనివార బాయేర్ సంస్థ ఆద్వర్యంలో మొక్కజొన్నలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా కంపెని జిల్లా మేనేజర్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మొక్క జొన్నలో బాయేర్ యొక్క కొత్తరకం హైబ్రిడ్ డీకేసి 9217 రకం చీడక పీడలకు గాలి వానలకు పడిపోకుండా ప్రతికూల పరిస్థితులకు తట్టుకుని అదిక దిగుబడిని ఇస్తుందని అన్నారు. రైతు రాజయ్య మట్లాడుతూ బయేర్ వారి డికేసి 9217 రకం మొక్కజొన్న చీడపీడలకు, తెగుళ్లకు తట్టుకుని బాగుందని సంతోషం వ్యక్తం చేశారు.

వేములవాడ వార్త
వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామిని శనివారం రాత్రి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కల్యాణ మహోత్సవం ఘనంగా జరుగగా ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, కటకం మల్లేశం, గడ్డం లక్ష్మారెడ్డి, ముస్కు పద్మ మల్లారెడ్డి, ఎండి.అజీం, ఎనుగుల లచ్చిరెడ్డి, లింగంపల్లి బాబు తదితరులున్నారు.



## తూతూ మంత్రంగా సామాజిక ప్రజా వేదిక సదస్సు



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన ఉపాధి హామీ సామాజిక ప్రజా వేదిక 15వ విడత సామాజిక సదస్సు తూతూ మంత్రంగా సాగింది. చందుర్తి మండలంలో 1.4.2022 నుంచి 31.3.2024 వరకు జరిగిన వివిధ పనులకు గాను 46826420 రూపాయలకు గాను ఆడిట్ జరిగింది. ఇందులో 9957 రూపాయలు రికవరీ, 7వేల రూపాయల జరిమానా మొత్తం 16957 రూపాయలను విధించారు. టిఆర్‌డిఓ శేషాద్రి, విజిలెన్స్ అధికారి రామారావు సమక్షంలో ఈ సదస్సులు నిర్వహించారు. మండలంలో ఎవరికీ సమాచారం లేకుండా సదస్సు నిర్వహించడం పట్ల సర్వత్రా విమర్శలు వచ్చాయి. మండల ఉపాధి హామీ అధికారులు తూతూ మంత్రంగా సమావేశాన్ని నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు రవీందర్, ప్రదీప్ తదితరులున్నారు.

## మోడీ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మోడీ మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమర యోధుడు విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ చిత్ర పటానికి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం చాటున కార్పొరేట్, ధనవంతులకు ప్రజల సంపదను దోచి పెట్టడానికి మోడీ మతోన్మాదాన్ని ఉపయోగిస్తున్నాడని, దేశ ప్రజల్లో అభద్రతా భావాన్ని పెంచి ప్రజల మధ్య విజభన తెచ్చే చట్టాలను రద్దు చేయాలని అన్నారు. బిజెపి అనురసిస్తున్న ప్రజాస్వామిక కార్పొరేట్‌శక్తులకు కొమ్ము గాస్తూ వారికి అనుకూలమైన విధానాలని అమలు చేస్తున్నాడని అన్నారు. యువకులు దీనికి వ్యతిరేకంగా దేశభక్తిని పెంపొందించి, దేశ రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి సీపల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్, జి.జ్యోతి, నాయకులు ఆర్ల సందీప్, సురేష్, నవీన్ తదితరులున్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోదాం

### మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



గోదావరిఖని, ప్రభాతవార్త.

దేశ వ్యాప్తంగా జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని, విజయం సాధించి బిఆర్ఎస్‌పార్టీ సత్తా చాటుదామని బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని లక్ష్మి పంక్షన్ హాల్‌లో శనివారం బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ప్రజల తిరస్కరణకు గురై ఓడిపోలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మాయ లో పడేసి గెలిచిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని, రైతులకు ఎన్నో రకాల ప్రయోజనాలను చేకూర్చిందని, అయినా ప్రజలు మరేదో కొత్తధనం కోరుకుని బిఆర్ఎస్ పార్టీని ఓడించారని, మూడు నెలల తర్వాత కొత్తదనం బూటకమని తెలుసుకొని బిఆర్ఎస్‌ను ఓడించినందుకు ప్రజలు బాధ పడుతున్నారని అన్నారు. కార్యకర్తలంతా శ్రమిస్తే పెద్దపల్లి పార్లమెంట్‌పై గులాబీ జెండా ఎగురవేయవచ్చని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సీనియర్ నాయకుడు పిటి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, తోడేటి శంకర్ గౌడ్, మెతుకు దేవరాజ్, అచ్చ వేణు, నారాయణదాసు మారుతి, మాదాసు రాంమూర్తి, కార్పొరేటర్ కవిత సరోజన, కన్నూరి సతీష్, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణానికి నోటీసులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని మద్దికుంట రోడ్డులో చేపడుతున్న భవన నిర్మాణం అక్రమంగా చేపడుతున్నారని గ్రామ పంచాయతీ కార్యదర్శి శనివారం నోటీసులు అంటించారు. పంచాయతీ రాజ్ చట్టం 2018లోని ఆదేశాల ప్రకారం గ్రామంలో నిర్మించుకున్న భవనం పూర్తిగా తొలగించబడుతుందని ఈ నోటీసుల ద్వారా తెలిపారు. నిబంధనలను అతిక్రమించి నిర్మాణం చేస్తున్నారని, దీనిపై అధికారులు మాట దిక్కరించిన నేపథ్యంలో నిబంధనల ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు.



## పోచమ్మ గుడి ప్రాణ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే దంపతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

11వ డివిజన్ భగత్ సింగ్ నగర్‌లో కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ సొంత ఖర్చులతో నిర్మించిన పోచమ్మ గుడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, ఆయన సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హోమం కార్యక్రమం చేపట్టారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలని కార్పొరేటర్ నిరంతరం ప్రజల్లో ఉంటూ సేవ చేస్తూ ప్రజల కోసం పోచమ్మ గుడి కట్టించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులతోపాటు అధిక సంఖ్యలో ప్రజలున్నారు.



## స్వతంత్ర సంగ్రామంలో క్షమా బిక్షను అరి కాలితో తన్ని ఉరి తాడును ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్

– సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

స్వతంత్ర సంగ్రామంలో క్షమా బిక్షను అరి కాలితో తన్ని ఉరి తాడును ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంఇ సభ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అఖిల భారత యువజన సమాక్య (ఎఐవైఎఫ్) పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ అతని జీవితం ఎంతో మంది యువకులకు ఆదర్శమని, 23 ఏళ్ల వయస్సులోనే బ్రిటీష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించే విధంగా పార్లమెంట్‌పై బాంబ్ వేసి తన స్వతంత్ర కాంక్షను తెలియజేసిన ధీరుడు సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు. దేశంలో ఉన్న విద్యార్థి, యువత భగత్ సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మత చాందస వాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మాచర్ల అంజి, తాళ్లపల్లి సురేందర్, ఆసాల నవీన్, నాయకులు బండారి సదానందం, రాకేష్, కిరణ్, రమేష్ తదితరులున్నారు.

## రైతులకు ఎల్లప్పుడూ అండగా కాంగ్రెస్

### నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు కృషి
### సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

రైతులకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. అకాల భారీ వడగళ్ల వానకు ముస్తాబాద్ మండలంలో పంట నష్టపోయిన రైతులను శనివారం కలిశారు. ఈసందర్భంగా మండలంలోని సేవా లాల్ తండాలో నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం రైతుల నుంచి పంట నష్టం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పరిహారం అందించేందుకు కృషి చేస్తానని రైతులకు భరోసా కల్పించారు. రైతులకు అన్ని వేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పంట నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్య పడవద్దని, నష్ట పోయిన పంటలకు పూర్తి స్థాయిలో పరిహారం అందేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా అకాల వడగళ్ల వాన కారణంగా విద్యుత్ స్తంబం విరిగి మీద పడి మృతి చెందిన ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన రైతు ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని కూడా సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చూస్తామని, మృతుని కుమారి పై చదువులకు అయ్యే ఖర్చులను చూసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కిషన్ రావు, అంజన్ రావు, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, బాల్ రెడ్డి, పెద్ద మున్న, రమేష్, ప్రశాంత్, నాయకులు, రైతులున్నారు.



## ఎండిపోయిన పంటలకు
# నష్టపరిహారం చెల్లించాలి

– జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని రూరల్ – ప్రభాతవార్త

ప్రాజెక్టుల్లో నీరు ఉన్నను రైతుల పంటలకు సాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పంటపొలాలను ఎండగొడుతుందని పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మదు ఆరోపించారు. శనివారం మండలంలోని సూరయ్యపల్లి గ్రామ శివారులోని ఎండపోయిన వరిపంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత పదిసంవత్సరాల్లో ఏనాడు రైతుల పంటపొలాలకు సాగునీరు కావాలని రైతులు రోడ్డెక్కలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టునుండి నీటిని తరలించుకపోతున్నారని ఇక్కడి రైతులకు సాగునీరు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేశారని అయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సాగునీటికి ఇబ్బందులు ఉండవని చెప్పినేడు రైతులకు సాగునీరు కూడ ఇవ్వటం లేదన్నారు. ఇటీవల వడగండ్ల వానకు నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ. 10వేలు నష్టపరిహారం అందిస్తామని చెప్పిన విధంగా ఎండిపోయిన పంటపోలాలకు ఎకరానికి రూ. 20వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, డైరక్టర్లు ఆకుల రాజబాబు, మాడిచి రాజుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు భీముని వెంకటస్వామి, తగరం శంకర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలసిన కార్మికులు



మంథని – ప్రభాతవార్త

మంథని మున్సిపాలిటిలోని పారిశుద్య సిబ్బందికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సమస్యలనను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన పెంద్రు రమ సురేష్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సీపతి బానయ్యలను పారిశుద్యసిబ్బందితో పాటు కలసి శాలువతో సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలను వరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించారు గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ పారిశుద్య సిబ్బందికి సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు రావటం లేదని అదేవిధంగా నాలుగు నెలల నుండి ఏరియర్స్ రావటం లేదని, కార్మికులకు పనిమొట్లు ఇవ్వటం లేదని ఆయన పేర్కొన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకని ఏప్రిల్ 1నుండి కార్మికులకు ఒకపూట పని పెట్టుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, నాయకులు వడ్లకొండ రాజయ్య, చిప్పకుర్తి చందు, సింగారపు గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

పాలకుర్తి, మార్చి23 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్బంగా నియోజకవర్గం సమస్యలను వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాకిరాల హరిప్రసాద్‌రావు, హనుమాండ్ల నరేందర్‌రెడ్డి, హనుమాండ్ల తిరుపతిరెడ్డి, నియోజకవర్గ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## దేశ యువత భగత్‌సింగ్ బాటలో పయనించాలి




జనగామ టౌన్, మార్చి23 ప్రభాతవార్త :

దేశ యువత విప్లవ వీరుడు భగత్‌సింగ్ బాటలో పయనిస్తేనే దేశ సమైక్యత సమగ్రత మతతత్వం మయామవుతుందని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. శనివారం సీపీఐ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో విప్లవ వీరుడు భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ గుర్రం మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 23ఏళ్ల యువకిశోరం తన అధ్యయనం ఆచరణతో దేశ యువతరాన్ని ఒకతాటిపైకి తీసుకవచ్చి సమైక్యత భారతావని సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం ఇన్క్విలాబ్ జిందాబాద్ నినాదంతో ఉరికంభం ఎక్కిన మహాయోధుడు యువకిశోరం మన భగత్‌సింగ్ ఆశయాలను ముందుకు తీసుకపోవడమే వారికి నిజమైన నివాళులన్నారు. కార్యక్రమంలో సీపీఐ జనగామ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, పుప్పాల ఐలయ్య, చామకూర యాకూబ్, దయాన నగేస్, సుదర్శన్, వీరస్వామి, గొల్కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం... రమనీయం

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

– భారీగా తరలి వచ్చిన భక్త జన సందోహం


చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం 11గంటల 45 నిమిషాలకు స్వామివారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి దంపతులు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ కల్యాణానికి గ్రామస్తులు కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ వేడుకల్లో జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, ఎంపిపి బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్, బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహ రావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, పొద్దు పొడుపు లింగారెడ్డి, మ్యాకల ఎల్లయ్య, దప్పుల అశోక్, చిలక పెంటయ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు కటక మల్లేశం, ఏనుగుల లచ్చిరెడ్డి, చింతపల్లి మునీందర్ రెడ్డి, అంబాల శ్రీకాంత్, గడ్డం శ్రీనివాస రెడ్డి, కాసారపు గంగాధర్, గంప పవన్, లింగంపల్లి బాబు, మల్యాల గంగ నర్సయ్య, బుర్ర వెంకట గౌడ్, వికృతి శ్రీనివాస్, కొండ లక్ష్మణ్ గౌడ్, జలగం కిషన్ రావు, రమేష్ రావు తదితరులు పాల్గొ న్నారు. భక్తులకు మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతి రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ను అభినందించిన కిసాన్ చైర్మన్



మంథని – ప్రభాతవార్త

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన అన్వేష్‌రెడ్డిని శనివారం గాంధీభవన్‌లో పెద్దపల్లి జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి అభినందించారు. ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థచైర్మన్ నియమించగా మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు అందబాటులోకి తీసుకవచ్చే విధంగా కృషిచేయాలని సురేందర్‌రెడ్డి కోరారు.

## తాహసీల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం

మంథని రూరల్ – ప్రభాతవార్త

మంథని తాహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 28న బహిరంగ ఇసుక వేలం ఉంటుందని తాహసీల్దార్ రాజయ్య తెలిపారు. ఇటీవలి కాలంలో మండలలోని వివిధ గ్రామాల్లో సీజ్‌చేసిన ఇసుక దాదాపు 85టన్నుల వరకు ఉంటుందని దీనిని వేలం వేయటం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు రూ.5000 ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## పేదలకు అండగా నిలుస్తున్న మంత్రి

– ఎల్ఓసి అందజేత

మంథని రూరల్ – ప్రభాతవార్త



మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన మొండయ్య చేతికి ఆపరేషన్ కోసం నీమ్స్ ఆసుపత్రిలో చేరటంతో ఆయన సహాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబును కోరగా ఆయనకు శనివారం రూ. 1.30లక్షల ఎల్ఓసి అందించారు. ఈ సందర్బంగా తమకు అండగా నిలబడిన మంత్రి శ్రీధర్‌బాబుకు మొండయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఆర్డీవో

మంథని – ప్రభాతవార్త

వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్డీవో కార్యాలయానికి వచ్చే వారికి దాహార్తిని తీర్చటానికి శనివారం కార్యాలయం ఆవరణలో చలివేంద్రాన్ని ఆర్డీవో హనుమనాయక్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యపై వెంటనే స్పందించండి

త్రిపురారం,23మార్చి,ప్రభాతవార్త:

ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని జెడ్పీటిసి ధనావత్ భారతి అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వైస్ ఎంపిపి అవిరేండ్ల మట్టయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిషన్‌భగీరథ,గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు సమన్వయంతో వ్యవహరించి పైపులైన్‌ల లీకేజిని అరికట్టడంతోపాటు అవసరం ఉన్న చోట గేట్ వాల్స్,నల్లాలను ఏర్పాటు చేసి నీటి ప్రవాహాన్ని అరికట్టి అందరికీ తాగునీరు అందేలా గ్రామపంచాతీ సిబ్బంది సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం విద్యుత్ ఏఈ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యాసంగిలో వ్యవసాయ అవసరాల కొరకు విద్యుత్ వినియోగం తగ్గిందని,ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచి తాగు నీటి అవసరాల కోసం నిరంతర విద్యుత్‌ను అందిస్తామన్నారు. సమయపాలన పాటించకపోవడంతో పలువురు అధికారులు సమావేశం ముగిసిన అనంతరం హాజరయ్యారు.ఈ సమావేశంలో వాసం శెట్టి సత్యప్రభ తహసీల్దార్ గాజుల ప్రమీల, ఏఈలు బోడ మోహన్‌గాంధీ,గార్లపాటి



వెంకట్‌రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్,పశువైద్యాధికారిణి సంకరమద్ది శశికళ,ఇంచార్జ్ ఎంపిఓ కోడిరెక్క రాజేంద్రకుమార్, ఏపిఎం అశోక్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫరీదాబేగం, విజయలక్ష్మి,కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయాలపై రైతులు అందోళన చెందవద్దు

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త

ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులు ధాన్యం విక్రయాలపై ఎలాంటి అందోళన చెందవద్దని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అన్నారు. శనివారం స్థానిక రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లకు అన్ని మిల్లులు సిద్దంగా ఉన్నాయని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ అసోసియేషన్ పనిచేస్తుందని, దాంట్లో ఎలాంటి మధ్యవర్తిత్వం, దళారీ వ్యవస్థకు అస్కారం లేదన్నారు. అదే విధంగా ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు అవసరం ఉంటే వెంటనే చెల్లిస్తున్నామన్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్), జిల్లా కలెక్టర్ పౌరసరఫరాలశాఖ అధికారుల అదేశాలతో రైతు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా సజావుగా కొనుగోళ్లు జరుపుతామన్నారు. ప్రభుత్వ లక్ష్యాల కనుగుణంగా ప్రభుత్వానికి, రైతులకు వారధిగా పనిచేస్తున్నామని,



మిర్యాలగూడ పట్టణం పెద్ద రైస్ ఇండ్రస్టీస్ అని వేల సంఖ్యలో ట్రాక్టర్లు రావడంతో చిన్న చిన్న సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని తమ దృష్టికి తీసుకరావాలన్నారు. రైతుల పరిస్థితి అర్థం చేసుకొని ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి లాభాలపేక్ష లేకుండా మద్దతు ధరకు అదనంగా ధాన్యం కొనుగోళ్ల చేస్తున్నామన్నారు. రైతులు పరిస్థితి అర్థం చేసుకొని మిల్లర్లకు సహకరించాలన్నారు.

# గంగదేవర జాతర ఏర్పాట్లు పూర్తి

గోగువారగూడెం(మిర్యాలగూడ), మార్చి 23 ప్రభాతవార్త

యాదవ అరాధ్యదైవమై గంగదేవర(గంగమ్మ) జాతర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేసినట్లు అలయ కమిటి సభ్యులు గౌని గంగయ్య, బొడ్డు సోమలింగం, జంగ స్వాములోరుయాదవ్‌లు తెలిపారు. స్థానికం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో గురగుట్టు గంగదేవర జాతరకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 ఏళ్లుగా గ్రామస్తులు పాడి పంటలు, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని మొక్కుంటూ కోరిన కోరెక్కలు తీర్చే తమ అరాధ్య దైవమైన జాతరను ఈనెల 24న అదివారం బోనాల గంపలతో గజ్జెల లాగులు ధరించి బేరిమోతాలతో ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ జాతరకు గ్రామంతో పాటు ఐలాపురం, అభంగాపురం, పెద్దదేవులపల్లి,బాబుసాయిపేట, అన్నప్పరెడ్డిగూడెం,





వేములపల్లి తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్నందున వారి సౌకర్యార్థం తాగునీటి వసతి, పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు తెలిపారు. వారి వెంట మట్టపల్లి లింగయ్యయాదవ్, పగిడి సోమయ్యయాదవ్, మేకల గోపయ్యయాదవ్‌లున్నారు.

## పోషక పదార్థాలు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు అందించే పోషకపదార్థాలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శిల్పిరెడ్డి పద్మ అన్నారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అదేశాల మేరకు శనివారం పట్టణంలోని సీతారాంపురం క్లస్టర్ పరిధిలో అంగన్‌వాడీలు పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషక పదార్థాలను ప్రదర్శించారు. గర్భిణీలు, కొర్రలు, సజ్జలు, రాగులు, సామలు, అరికెలు, అకుకూరలు, మునగాకు, పాలకూర, తోటకూర తదితర అకుకూరలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు షాహిన్, మహారాజ్‌ఫబానా, విజయ, చంద్రకళ, నాగమణి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పెంచాలి

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యతను ప్రజలకు తెలిపి ఓటు నమోదు శాతాన్ని పెంచాలని మెప్మా పిడి కరుణాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడలో క్రమబద్ధమైన ఓటర్ విద్య(స్వీప్) ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఓటరు ఎన్నికలపై అవగాహన కలిగి ఓటు నమోదు, ఫిర్యాదులు(సీవిజిల్) సాంకేతికతపై అవగాహన కలిగియుండాలన్నారు. బిఎల్వోలు, అర్పీలు, సమభావన సంఘ సమాఖ్యలు, అంగన్‌వాడీ టీచర్లు విస్తృత ప్రచారం చేసి ఓటింగ్ శాతాన్ని పెరిగే విధంగా చూడాలన్నారు. ఓటు నమోదులో అనాసక్తి గల కారణాలను ఓటర్లను అడిగి తెలుసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డిసిసి శివాజినాయక్, టిఎంసి బక్కయ్య, సిఓలు మామిడాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన రాజ్‌ఠాకూర్

- రోడ్ల విస్తరణకే ప్రథమ ప్రాధాన్యత
- వ్యాపార సముదాయాల నిర్మాణాలు నిర్మిస్తాం
- రాజీవ్ హైవేపై సర్వీస్ రోడ్లకు అత్యంత ప్రాధాన్యత
- ఎవరూ ఏది చెప్పిన అభివృద్ధి విషయంలో నో కాంప్రమైజ్
- ఇది రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ నిర్ణయం



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎవ్వరు ఏది చెప్పిన అభివృద్ధి విషయంలో నో కాంప్రమైజ్. రాజ్‌ఠాకూర్ ప్రగతి మార్క్ చూపిస్తా. ఈ అయిదు సంవత్సరాల కాలంలో గోదావరిఖని పట్టణ స్వభావాన్ని మార్చేందుకు ప్రయత్నం చేస్తా. రామగుండం నియోజక వర్గం అభివృద్ధి నా ఆకాంక్ష. నా స్వప్నం. నేను ఎమ్మెల్యేగా ఎంత చేయాలో అంత వరకు చేసి చూపిస్తా అని కృత నిశ్చయంతో ఉన్నారు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రధాన కేంద్రం అయిన గోదావరిఖని పట్టణంలోని వివిధ వ్యాపార కూడలిలో రోడ్ల వెడల్పు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసి ఏ ఒక్క చిన్న వ్యాపారికి కూడా నయా పైసా నష్టం జరగకుండా ప్రతి ఒక్కరూ సంతృప్తి చెందే విధంగా అందరికీ ఇందులో ఎవరూ మధ్యవర్తులు లేకుండా అందరికీ న్యాయం చేయడానికి కృషి చేస్తున్నారు. అలాగే బసంతనగర్ దగ్గరి హెచ్‌కెఆర్ రాజీవ్ రహదారి టోల్ గేట్ నుంచి గంగానగర్ గోదావరి నది వరకు సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించాలనే సంకల్పంతో ఉన్నారు. ఈ విషయంలో కూడా రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. ఇందులో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని, ప్రజలకు ఉపయోగపడే చిన్న పని అయిన ఎంత పెద్ద పని అయిన ప్రజల సౌకర్యం కోసం నిలబడతానని, ఏ ఒక్కరి మధ్యవర్తిత్వం పని చేయదని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అంటున్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన పనులు చేయడం తన బాధ్యత అని, ఖచ్చితంగా అమలు చేస్తానని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు.

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

### -25వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి

మిర్యాలగూడ, మార్చి 23 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 25వార్డులో శ్రీకృష్ణమానసకాలనీలో శ్రీకృష్ణపట్నంహోటల్ సమీపంలో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీలో చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకపోవడంతో భరించలేని దుర్వాసనతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకరాగా తక్షణమే అయన స్పందించి పరిసరాలను పరిశీలించి మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అయన వెంట మండాది శంకర్, శ్రీనివాస్, జాన్‌రెడ్డి, బిఎల్‌అర్‌బ్రదర్స్ తదితరులున్నారు.

# ఘనంగా భగత్‌సింగ్,రాజ్‌గురు సుఖ్‌దేవ్ వర్థంతి

మిర్యాలగూడ,మార్చి 23 ప్రభాతవార్త

ఏఐకెఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్,ఏఐఎఫ్‌డివై నల్లగొండ జిల్లా కమిటి అధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖ్‌దేవ్‌ల 93వ వర్థంతిని శనివారం మిర్యాలగూడలో ఎఐఎఫ్‌డివై జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, నాయకులు పోతుగంటి కాశీ, భరత్‌లు మాట్లాడుతూ అనాటి బ్రిటిష్ పాలకులు కమ్యూనిస్టులను, కార్మిక ఉద్యమాలను అణిచివేసేందుకు ప్రజాభద్రత బిల్లును, పారిశ్రామిక సంబందాల బిల్లులను తీసుకొచ్చిందన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురుసుఖ్‌దేవ్ ముగ్గురు భారత విప్లవానికి నిలువుటద్దమన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, సుజేందర్, హరీష్, వంశీ, సందీప్, నాని, అజయ్, రాఘవ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# 17 పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుంది

**- ప్రోటోకాల్ అధికారులు పాటించాలి - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ టికెట్ మీద ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన దానం నాగేందర్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఆయనను ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల జాబితాలో ఆయన పేరు ఉందని, వెంటనే ఆయనను సస్పెండ్ చేయడంతో పాటు ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ హక్కులను కాపాడాల్సి న అవసరం తెలంగాణ స్పీకర్‌కు ఉందని, వెంటనే దానం నాగేందర్‌పై వేటు వేయాలన్నారు. దానం నాగేందర్ విషయంపై ఇటీవల స్పీకర్‌ను కూడా కలిశామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆడియో లీక్ అయిందని దానిలో హుజురాబాద్ నియోజకవర్గం తరఫున ప్రజలు తనను ఎన్నుకున్నప్పటికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా చేయడానికి హుజురాబాద్ ఆర్డిఓ ఎమ్మార్వోలకు ఫోన్ చేసి బెదిరించడం సిగ్గుచేటన్నారు. మంత్రి వ్యవహార శైలి బాగాలేదని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. కరీంనగర్ గడ్డమీద నుంచి మంత్రి పొన్నంకు సవాల్ విసురుతున్నానని, అసలు ఆర్డిఓకు నాకు ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణ జరగలేదన్నారు. ఆడియో లీక్ చేసింది హుజూరాబాద్ ఆర్‌డిఓ కాదని మంత్రి ఆఫీస్ నుంచే ఆడియో లీక్ అయిందని ఆరోపించారు.. మంత్రి ఆఫీస్ నుంచి లీకైన సంభాషణకు అమాయకులైన ఆర్డిఓ, ఎమ్మార్వోల పైన కక్ష సాధింపు చర్యలు ఎందుకన్నారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి విషయంలో ఆవేశానికి లోను అవుతున్నారని, ప్రజలతో మాట్లాడే తీరు కూడా బాగాలేదని, అందుకే ఇకనుంచి ఆయనకు ఆవేశం స్టార్ అని బిరుదు కేటాయిస్తున్నారని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో ఇలాంటివి చేస్తేనే తను ఉన్న ఏరియాలో కూడా 20 ఓట్లకు మించలేదన్నారు. ప్రజలు ఒక్క గొప్ప అవకాశం ఇచ్చారని, దానిని మంత్రి సద్వినియోగం చేసుకోవాలి తప్ప బూతు పురాణంతో ప్రజలు విసిగించుకునే పనులు పొన్నం మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో గెలుస్తుందన్నారు. కరీంనగర్ పార్లమెంటులో బీఆర్ఎస్ జెండా ఎగరబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులంతా కేసీఆర్ పార్టీని ఎందుకు ఓడించామని బాధపడుతున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలల్లో గడిచిన పది సంవత్సరాలు తెలంగాణలో ఒక ఎకరమైన ఎండిపోయిందా అని ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంఆ రైతులతోపాటు యువకులంతా బీఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పక కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు ఇచ్చి తాము ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెలు శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# పోషణ పక్షోత్సవాల నిర్వహణలో కరీంనగర్‌కు మొదటి స్థానం

**- ముగిసిన పోషణ్ అభియాన్ ఉత్సవాలు**



**కరీంనగర్, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పోషణ పక్షోత్స వాలు శనివారంతో ముగిశాయి. జిల్లా కేంద్రంతో పాటు ప్రాజెక్టు, మండల, గ్రామస్థాయిలో ఈ ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసంతో పాటు పోషకాహారం గురించిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణ వివరాలను సూచించే ఆన్‌లైన్ సైట్‌లో తెలంగాణలో కరీంనగట్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పౌర సరఫరాల శాఖ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖల సమన్వయంతో పోషణ పక్షోత్స వాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సి న ఆహారం, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని యుక్త వయస్సు వరకు తీసుకోవాల్సి న ఆహారం గురించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు



ఏర్పాటు చేశారు. కిశోర బాలికలు ఎంత మోతాదులో ఏయే ఆహారం తీసుకోవాలో ఐసిడిఎస్ అధికారులు వివరించారు. గిరిజన సాంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక ఆహార పద్ధతులు అందులో ఉండే విటమిన్ల గురించి సమాచారాన్ని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టిన గంటలోపు శిశువు ముర్రుపాలు పట్టించవలసిన ఆవశ్యకతను, 6నెలల వరకు కేవలం తల్లిపాలు, 7వ నెల నుండి తల్లిపాలతో పాటుగా ఇవ్వవలసిన అనుబంధ ఆహారం గురించి తల్లిదండ్రులకు సూచించారు. చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన సదస్సు ల ద్వారా వివరించారు. కేవలం ఆడవారికే కాకుండా పోషకాహారం ప్రాధాన్యతను తెలుసుకునేలా మగవారికి వంటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించిన పోషణ పక్షోత్స వ కార్యక్రమాల నిర్వహన వివరాలను సూచించే ఆన్లైన్‌లో తెలంగాణలో కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతిని, ఐసిడిఎస్, పోషణ్ అభియాన్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు.

# క్షయ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్**

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :** క్షయ నివారణ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని మోతెవాడ అర్బన్ హెల్త్ సెంటర్‌లో శనివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్స వం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో ప్రతి ఏటా 1900 కేసులు నమోదు అవుతున్నాయని ఈ ఏడాది మార్చి వరకు 426 కేసులు గుర్తించామని అన్నారు.రెండు వారాలకు మించి దగ్గు,ఆకలి లేకపోవడం,జ్వరం,బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ బాధితులకు ఉచితంగా మందులు అందజేయడంతో పాటు ప్రతినెల రూ.500 పోషణ భత్యం అందిస్తున్నామని అన్నారు.దాతల సాయంతో నిక్షయ పోషణ కిట్లను నిరుపేదలకు అందిస్తున్నామన్నారు.ప్రపంచ క్షయ నివారణ దినోత్స వం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు.క్షయ వ్యాధిని త్వరితగతిన గుర్తించి సరైన చికిత్స పొందితే తక్కువ సమయంలోనే పూర్తిగా కోలుకునే అవకాశం



ఉందని ఈ సందర్భంగా తెలిపారు.మొండి టిబి బాధితులకు ఏడాది నుంచి రెండేళ్ల వరకు అధునాతన మందులతో చికిత్స అందిస్తున్నామని అన్నారు.అనంతరం ఆయన క్షయ నివారణకు కృషి చేసిన సిబ్బందిని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు గీతిక, శ్రావణి, స్వాతి, డిపిపిఎం కట్ట హరీష్,సూపర్వైజర్లు సిబ్బంది తదితరులున్నారు.

# రైతు సమస్యలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో సమావేశమైన ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలటంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ ఉత్తం కుమార్ రెడ్డితో తెలంగాణ రాష్ట్ర విప్, వేములవాడ నియోజక వర్గ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజక వర్గంలోని రైతుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు వెంటనే సాగునీరు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతన్నలకు ప్రభుత్వం చేయూతనందించాలని సూచించారు. ఆయన వెంట ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

# కాకర్లపల్లి గ్రామ సమస్యలపై మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం



**మంథని రూరల్ -ప్రభాతవార్త:** మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం కాకర్లపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు రాష్ట్ర ఐటీ మ ంత్రి శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందించారు. కాకర్లపల్లి గ్రామంలో ఎస్సీ, యాదవసంఘం కమ్యూనిటీహాల్స్ నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా ప్రభుత ్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస ్టలో ఉన్నందున నూతన భవనాలను ఏర్పాటు చేయాలని, గ్రామంలోని పోచమ్మదేవాలయం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో మిని గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, యాదవవాడ వాటర్ ట్యాంకు నుండి కెనాల్‌ద్వార ఎస్సీ కాలని కలుపుకుంటూ బైపాస్‌రోడ్డు నిర్మాణం చేపట్టాలని , కాకర్లపల్లి గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా గుర్తించాలని అదేవిధంగా యాదవవాడలో వాటర్‌ట్యాంక్ శిథిలావస్థలో ఉందని దీని స్థానంలో నూతన వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మంత్రిని కలిసిన వారిలో మాదరబోయిన కిషన్, ఓదెలు, మహేశ్ తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యవసాయ అధికారి అకస్మిక తనిఖీ



**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:** కోరుట్ల మండల వ్యవసాయ అధికారి కార్యలయమును,మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వాణి అకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు రిజిష్టర్లను పరిశీలించి మండల వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ రైతు వేదిక మండల కేంద్రంలో రిజిష్టర్లలను ఎప్పటికప్పుడు సరి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి,ఏఈఓలు పాల్గొన్నారు.

